జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?


మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 119 | హైదరాబాద్, జులై 13 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# దీక్షలతో దద్దరిల్లిన తెలంగాణ..

## బీఆర్ఎస్ vs కాంగ్రెస్.. ధర్నాలు




తెలంగాణలో పొలిటికల్ టెంపరేచర్ ఒక్కసారిగా పెరిగిపోయింది. కూల్ వెదర్‌లో సైతం మంటలు పుట్టిస్తున్నారు నేతలు. ఎన్నికలవేళ ప్రతి చిన్న ఛాన్స్‌ను వినియోగించుకుంటూ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. రేవంత్ ఫ్రీ పవర్ కామెంట్స్‌ను అస్త్రంగా మార్చుకొని ధర్నాలతో హోరెత్తించింది బీఆర్ఎస్. ఇదీ కాంగ్రెస్ నైజం అంటూ రైతులందర్నీ తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేసింది. ఇక, కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్‌కి కౌంటర్‌గా నిరసనలతో హీట్ పుట్టించింది. ఇలా ధర్నాలు, దీక్షలతో దద్దరిల్లిపోయింది తెలంగాణ. ఒకవైపు బీఆర్ఎస్, ఇంకోవైపు కాంగ్రెస్.. పోటాపోటీగా ఆందోళనలు చేశాయ్!. ఉచిత విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యల్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు చేస్తే%ూ% కౌంటర్‌గా విద్యుత్ సబ్‌స్టేషన్ల దగ్గర ఆందోళనలు నిర్వహించింది కాంగ్రెస్. రెండు పార్టీలు కూడా నిరసనలతో హోరెత్తించాయి. కొన్నిచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాటలు జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయ్!. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్.. ఇలా ప్రతి జిల్లాలోనూ పెద్దఎత్తున ఆందోళనలు చేశారు బీఆర్ఎస్ కార్యకర్తలు. కాంగ్రెస్‌కి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్ దిష్టిబొమ్మలు దగ్ధంచేసి నిరసన తెలిపారు. హైదరాబాద్ విద్యుత్‌సౌధ ముందు ధర్నాచేసిన ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. రైతాంగం సంతోషంగా ఉండటం రేవంత్‌కి ఇష్టంలేదన్నారు. అందుకే, తన మనసులో ఉన్న కుట్రను బయటపెట్టారన్నారు కవిత.ఇక, రేవంత్ పేరు చెబితేనే ఒంటికాలిపై లేచే మంత్రి మల్లారెడ్డి, తనదైన స్టైల్లో నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌కి పవర్ ఇస్తే రైతులకు పవర్ కట్ అవుతుందంటూ సెటైర్లు వేశారు. సలు, ఉచిత విద్యుత్ పథకానికే బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ అన్నారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఫ్రీ పవర్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్దాం, 24గంటల త్రీ ఫేజ్ కరెంట్ ఇస్తున్నట్టు నిరూపించగలవా అంటూ కేటీఆర్‌కి సవాల్ విసిరారు ఎంపీ కోమటిరెడ్డి. బీఆర్ఎస్‌కి కౌంటర్‌గా ఆందోళనలు చేస్తూనే, రాహుల్‌గాంధీకి మద్దతుగా సత్యాగ్రహ దీక్షలు కూడా చేసింది కాంగ్రెస్.

ఓవరాల్‌గా పోటాపోటీ ధర్నాలతో తెలంగాణలో పొలిటికల్ టెంపరేచర్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరి కొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టాయి. ఎన్నికలే లక్ష్యంగా ముందుకు వెళు_న్నాయి.. ఈ హీట్ అండ్ హాట్ పొలిటికల్ వెదర్ ఇవాళ్టితో ముగుస్తుందా? లేక, ఎన్నికల వరకు ఇంకా కొనసాగుతూనే ఉంటుందా?.. అసలు, తెలంగాణ రాజకీయం మున్ముందు ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. అనేది చూడాల్సి ఉంది..

# రైతును రాజు చేసే సీఎం కేసీఆర్ కావాలా?

## 3 గంటల కరెంట్ చాలన్న రాబందు కావాలా? : కేటీఆర్



హైదరాబాద్: రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుంది.. 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ నోట రైతులకు రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే నిన్న ధరణి తీసేస్తామని అన్నడు రాబందు.. నేడు 3 గంటల కరెంట్ చాలు అంటున్నాడని అని సీరియస్ అయ్యారు.నాడు చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నాడని.. నేడు చోటా చంద్రబాబు వ్యవసాయానికి మూడు పూటల కరెంట్ దండగ అంటున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. మూడెకరాల రైతుకు మూడు పూటల కరెంట్ ఎందుకు అనడం.. ముమ్మాటికీ సన్న, చిన్నకారు రైతును అవమానించడమే అని స్పష్టం చేశారు. నోట్లు తప్ప.. రైతుల పాట్లు తెల్వని రాబందును నమ్మితే రైతు నోట్లో మట్టి కొట్టుడు ఖాయమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ చిన్నకారు రైతులు అంటే చిన్న చూపు అని.. సన్నకారు రైతు అంటే సవతి ప్రేమ అని అన్నారు. నాడు ఏడు గంటల కరెంట్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన కాంగ్రెస్.. నేడు ఉచిత కరెంట్‌కు ఎగనామం పెట్టే కుట్ర చేస్తోందని పేర్కొన్నారు. మూడు గంటలతో మూడెకరాల పొలం పారించాలంటే బక్కచిక్కిన రైతు బాహుబలి మోటార్లు పెట్టాలని ఎద్దేవా చేశారు. అరికాలిలో మెదడు ఉన్నోళ్లను నమ్ముకుంటే రైతుల బతుకు ఆగమవుతుందని అన్నారు. మరోసారి రాబందు 3 గంటల మాటెత్తితే.. రైతుల చేతిలో మాడు పగలడం ఖాయమని స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్నలకు ఇది పరీక్షా సమయం అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతును రాజును చేసే మనసున్న సీఎం కేసీఆర్ కావాలా? మూడు గంటల కరెంట్ చాలన్న మోసకారి రాబందు కావాలో నిర్ణయించుకోవాలని సూచించారు.

# యమునకు పోటెత్తిన వరద..

## చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డు



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: : యమునా నది మహోగ్రరూపం దాల్చింది. గత కొద్ది రోజులుగా ఉత్తరాది రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో నదిలో వరద ఉధృతి చరిత్రలోనే ఎన్నడూ లేని స్థాయికి చేరుకుంది. 1978 నాటి గరిష్ట వరద రికార్డును అధిగమించి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అర్థించారు. ఎగువన ఉన్న హత్నీకుండ్ జలాశయం నుంచి నీటిని పెద్ద మొత్తంలో ఒకేసారి విడుదల చేయకుండా నియంత్రించాలని, తద్వారా వరద ప్రభావాన్ని తగ్గించాలని కేంద్ర జల సంఘాన్ని కోరారు.మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో అటు ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన మంత్రులతో పాటు బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ కూడా పర్యటించారు. ఇళ్లు, మార్కెట్లలోకి నీరు చేసి తీవ్ర అవస్థ పడుతున్న ప్రజలను పరామర్శించారు. అధికారుల సహాయచర్యలను పర్యవేక్షించారు. మరోవైపు ఎర్రకోటకు వెనుకవైపున ఉన్న లోహపు వంతెనపై రాకపోకలను ప్రభుత్వం ఇప్పటికే మూసేసింది. వరద ప్రవాహం వంతెన కింది భాగాన్ని తాకుతూ వెళ్తోంది. మరింత పెరిగితే వంతెనకు సైతం ముప్పు పొంచి ఉంది.

**ఆల్ టైమ్ రికార్డ్ వరద**

యమునా నదిలో వరద తీవ్రత 205.33 మీటర్లు దాటితే ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. రెండ్రోజుల క్రితమే ఈ మార్కును దాటి ప్రవహిస్తున్న యమునా నది బుధవారం మధ్యాహ్నానికి చరిత్రలోనే ఎన్నడూ లేనంత గరిష్టస్థాయికి చేరింది.

# లక్ష్మీ బరాజ్‌లోకి భారీగా వరద నీరు..

## 36 గేట్ల ఎత్తివేత



మహదేవపూర్ : లక్ష్మీ బరాజ్‌లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత నది ద్వారా బుధవారం బరాజ్‌కు 1,23,800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. దీంతో బరాజ్‌లోని 84 గేట్లకు గాను ప్రస్తుతం 36 గేట్లు ఎత్తి 1,29,260 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు భారీ నీటి పారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు. బరాజ్ నిల్వ నీటి సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 13.36 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ప్రస్తుత నీటి మట్టం బరాజ్ రివర్ బెడ్ నుంచి 11.1 మీటర్లుగా ఉందని ఆయన వెల్లడించారు.

**కాళేశ్వరం వద్ద 1.30 లక్షల క్యూసెక్కులు**

త్రివేణి సంగమం కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉధృతి క్రమంగా పెరుగుతోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుండడంతో ప్రాణహిత నది పొంగి కాళేశ్వరం వద్ద గోదావరిలో కలిసి వరద ఎక్కువగా వస్తోంది. బుధవారం 1.30లక్షల క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. పుష్కరఘాట్ అనుకొని పారుతుండగా రాత్రి వరకు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఫ్రాన్స్ పర్యటనకు సిద్ధమైన ప్రధాని మోదీ..




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన చేసేందుకు సిద్ధమయ్యారు. జులై 13, 14వ తేదిల్లో ఆయన అక్కడ పర్యటించనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రధానిని ఆహ్వానించారు. అయితే ఈసారి ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ముందుగా జులైన 14 ప్యారిస్‌లో జరగనున్న నేషనల్ డే పరేడ్‌లో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఆ తర్వాత ఈ పరెడ్‌లోనే సైనికుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. ఈ వేడుకల్లో భారత సైనిక బృందాలు కూడా పాల్గొననున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్రధానిని అధికా రిక విందుకు.. అలాగే ప్రైవేట్ విందుకు కూడా ఆహ్వానించనున్నారు.ఈ పర్యటన నేపథ్యంలో ఇరువురు దేశాధినేతలు.. వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చలు జరుపనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సెనెట్, నేషనల్ అసెంబ్లీ అధ్యక్షులతో కూడా సమావేశమవుతారు. ఆ తర్వాత అక్కడి ప్రవాస భారతీయులు, భారత్, ఫ్రెంచ్ సంస్థల సీఈవోలతో కూడా ఆయన భేటీ కానున్నారు. ఫ్రాన్స్ రెండు రోజుల పర్యటన ముగిసిన తర్వాత ప్రధాని మోదీ జులై 15న తిరుగు ప్రయాణంలో యూఏఈలో పర్యటించనున్నారు. అక్కడ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జయేద్ అల్ నయాన్‌ను కలవనున్నట్ల భారత విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. అలాగే ఈ దేశాధినేతలు ద్వైపాక్షిప చర్యలు జరుపుతారని పేర్కొంది.

# ఇకనుంచి స్కూళ్లలో విద్యార్థులకు సీపీఆర్ శిక్షణ



హైదరాబాద్ :గుండె అలసిపోతుంది. అకస్మాత్తుగా ఆగిపోతుంది. జ్వరం, జలుబు వచ్చినంత ఈజీగా గుండెపోట్లు వస్తున్నాయి. వయసుకు సంబంధం లేకుండా మనుషులు కుప్పకూలిపోతున్నారు. అప్పటివరకు ఆడి పాడిన ఆ హృదయం ఒక్కసారిగా ఆగిపోతుంది. కారణాలు ఏవైనా కొంతమందినైనా కాపాడేందుకు పరిష్కారం మాత్రం ఉంది. అదే సిపిఆర్. కార్డియో పల్మనరీ రీసోసిటేశన్ సీపీఆర్ అని పిలవబడే ఈ ప్రక్రియ కార్డియాక్ అరెస్టు జరిగిన సమయంలో అప్లై చేస్తే సగం మందిని కాపాడే అవకాశం ఉంటుంది. గుండెలో నుంచి రక్తం సరఫరా చేసే రక్తనాళాలు బ్లాక్ కావడం వల్ల వచ్చేదే కార్డియాక్ అరెస్ట్. ఆ సమయంలో సిపిఆర్ చేయడం వల్ల బ్లడ్ సర్క్యులేషన్ స్పీడ్ పెరిగి బ్లాక్ క్లియర్ అవ్వడం వల్ల మనుషులు బతికే అవకాశం చాలా ఎక్కువ.కానీ ఈ మధ్యకాలంలో జరుగుతున్న మరణాల్లో సగం కంటే ఎక్కువ మరణాలు అందుబాటులో ఉన్నవారికి సిపిఆర్ చేయడం తెలియకపోవడం, దగ్గర్లో ఆసుపత్రులు లేకపోవడం వల్లనే చనిపోతున్నారు. గుండెపోటు వచ్చిన మనిషి పక్కన ఉండేవారిలో ఒక్కరికైనా సీపీఆర్ గురించి అవగాహన ఉంటే ప్రాణాన్ని కాపాడినవాళ్లవుతారు.



## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు





ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధి: "వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అనవసరం, రైతులకు 3గంటల కరెంటు చాలు అంటూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కండిస్తూ. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో రైతులు, రైతు నాయకులతో కలిసి నిరసన చేస్తూ రేవంత్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ సత్తు వెంకట్ రమణారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బి అర్ ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## వాహనాలు ముమ్మారంగా తనిఖీ చేస్తున్న ఎస్ఐ కృష్ణారెడ్డి




ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పక హెల్మెంట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు పెండింగ్ లోనున్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఇబ్రహీంపట్నం ప్రధాన కోడళ్ళతోపాటు శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధించామన్నారు. వాహన తనకి లో భాగంగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



శంకరపట్నం జూలై 12 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ తెలియజేశారు. నూతన విద్యా విధానం 2020 రద్దు చేసి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని సాగర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆదిత్య , అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ తవ్వకాల అనుమతికి ప్రజాభిప్రాయ సేకరణ



శంకరపట్నం జూలై 12 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కొత్తగట్టు శివారులో గ్రానైట్ తవ్వకాల కోసం రామగుండం కాలుష్య నియంత్రణ మండలి అధికారులు బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సర్వే నంబర్ 157లో గ్రానైట్ తవ్వకాల కోసం అనుమతులు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో అభిప్రాయ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్లాల్ప్రసాద్, తహసీల్దార్ గూడూరి శ్రీనివాసరావు, ఆర్ఐ లక్ష్మారెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలి



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతి నిధి: అశ్వారావుపేట మండలంలోని పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఏడవ రోజులో భాగంగా (జేఏసీ) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులందరూ అర్ధనగ్న ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం సమ్మె శిబిరం వద్దకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ. జూపల్లి రమేష్. అశ్వారావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అట్టం రమ్య ఎంపీటీసీలు వేముల. భారతి సత్యవరపు తిరుమల జేష్ఠ సత్యనారాయణ చౌదరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ వేముల ప్రతాప్ తదితర నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ జేఏసీ కార్మికులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కార్మికులకు పనిచేస్తున్న మాకు కనీస సౌకర్యాలు అయిన కల్పించకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు అదేవిధంగా మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కలిసి వేతనం అమలు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అర్హులైన వారికి పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు తక్షణ సహాయం కింద 30 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులందరూ తమ న్యాయమైన సమస్యల కోసం సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ జడ్పిటిసి ఎంపీడీవో ఎంఆర్ఓ ఎంపీటీసీలు సర్పంచులు అందరి ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ ఈ జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేసి పై స్థాయి అధికారులకు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి వెంకటప్పయ్య కేసుపాక నరసింహారావు. గౌరవాధ్యక్షులు మట్లకుంట కామేశ్వరరావు. మూల అప్పన్న . మండల ట్రెజరర్ వేల్పుల ముత్తారావు. కమిటీ సభ్యులు మురళి కట్ట శీను. విజయకుమార్. రంజిత్ సింగ్. బాణాల వరలక్ష్మి . తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




చేవెళ్ల జులై 12 (ప్రజా పాలన ):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని విద్యార్థి సంఘాల నాయకులు, ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్య సంస్థలను బంధు నిర్వహించారు. బందు లో ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు విద్యార్థి సంఘాల నాయకులను విద్యార్థి నాయకులను. పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యాని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ..రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ యూనిఫార్మ్ అందజేయాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని విద్యాశాఖలోఖాళీగా ఉన్న 25వేల పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీలను అరికట్టాలని ఫీజు నియంత్రణ కోసం సమగ్ర చట్టం చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు బందుకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చాలా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, బేగరి అరుణ్ కుమార్ ఎర్రవల్లి శ్రీనివాస్ పిడిఎస్యు జిల్లా నాయకులు గీత చేవెళ్ల డివిజన్ నాయకులు జైపాల్ శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు ఏసుదాసు విగ్నేష్ సాయి గణేష్ సురేష్ పాల్గొన్నారు వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి ఏండ్లు గడుస్తున్నా కొత్తగా ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయలేదు అన్నారు మంజూరు చేయక పొగా నాలుగు చక్రాల వాహనాలు ఉన్న వ్యవసాయనికి దున్ను కోవటానికి ట్రాక్టర్ ఉన్న ఆర్ టి సి కార్మికులుగా ఉన్న వివిధ కారణాలతో షరతులు విధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా మంది రేషన్ కార్డులు తొలగించింది తప్ప ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయ లేదు అన్నారు ఎంతో మంది మధ్య తరగతి పేద ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని అదికారులకు మోర పెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి చీమ కుట్టి నట్టు కూడా కావటం లేదు గత కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయుంచిన గొప్ప ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి కానీ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న రేషన్ కార్డు లనే వివిధ కారణాలతో తొలగించటమే కాకుండా రేషన్ దుకాణంలో సరఫరా చేసే నిత్యావసర సరుకుల కు కోతలు విధించి ఒక్క బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ పేద ప్రజల నడ్డి విరిసిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు ఇప్పట్టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేలుకొనిఆర్టీసీ కార్మికుల కుటుంబ లకు ట్రాక్టర్ ఉన్నకుటుంబాలకు నాలుగు చక్రాల వాహనాలు ఉన్న కొంత మందివి తొలగించారు వివిధ కారణాలతో తొలగించిన రేషన్ కార్డులు మళ్ళీ వెంటనే మంజూరు చేయాలి కొత్తగా దరఖాస్తు లు చేసుకున్న అర్హులైన వారందరికీ ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ కార్డులు మంజూరు చేయాలి రేషన్ దుకాణాలలో గత ప్రభుత్వాలు సరఫరా చేసిన నిత్యావసర సరుకులు అన్ని సరఫరా చేసి నీరు పేద కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వం పై పోరాటం చేస్తాం అని హెచ్చరిస్తున్నాం.

## శారీరక, మానసిక ఆరోగ్యంతో మంచి భవిష్యత్తు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 12, ప్రజాపాలన:శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటంతో మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 9వ యోనెక్స్ - సన్రైజ్ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అండర్-19 బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రమా రాజేశ్వరి, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించేందుకు కృషి చేసిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యుల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ మధ్య కాలంలో పిల్లలు కేవలం చదువుపై శ్రద్ధ వహిస్తున్నారని, పిల్లలకు శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం అవసరమని, ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణతో పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించవచ్చని, వారి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. అనంతరం కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లతో పిల్లల జీవనశైలి మారిపోయిందని, కొవిడ్ కాలంలో నెలకొన్న పరిస్థితులతో పిల్లలు స్మార్ట్ఫోన్లకు మరింతగా అలవాటు అయ్యారని, ఈ పరిస్థితిని మారుస్తూ పిల్లలను క్రీడల వైపు మొగ్గు చూపేలా ప్రోత్సహించాలని తెలిపారు. శరీరాన్ని ధృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంతో ఆలోచన బావుంటుందని, ఆలోచన బావుంటే భవిష్యత్తు మరింత బావుంటుందని, శరీరాన్ని, మనస్సును సమర్థవంతంగా ఉంచడంతో మంచి సమాజాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.పి. తిరుపతిరెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధి గాజుల ముఖేష్ గౌడ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల అభివృద్ధిలో బ్రదర్స్ సేవలు అభినందనీయం



చేవెళ్ల జులై 12' (ప్రజాపాలన ):చేవెళ్ల గ్రామంలో చేవెళ్ల బ్రదర్స్ విశేష సేవలు అందిస్తున్నారని ఎంపీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం అభినందించారు. బుధవారం నాడు చేవెళ్ల గ్రామంలో అంగడి బజార్ కాలనీలో భక్తుల సౌకర్యార్థం పోచమ్మ గుడి చుట్టుపక్కలసర్పంచ్ బండారు ఆగి రెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సిసి బెడ్ పనులు ప్రారంభించారు. . అంబేద్కర్ నగర్ కాలనీ తో పాటు అంగడి బజార్ కాలనీలో కూడా సీసీ బెడ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని వివరించారు. చేవెళ్ల ప్రజలు అడిగిందే తడవగా సి.సి. బెడ్ ను ఏర్పాటు చేసి ఔరా శభాష్ అనిపించే విధంగా సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డిలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పిలిస్తే పలికే నాయకుడుగా ప్రతి విషయంపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీటీసీ సభ్యుడు గుండాల రాములు, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలంపల్లి వీరేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు గడ్డమీద పెంటయ్య గౌడ్,యలల మహేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్,వార్డ్ మెంబర్లు శ్రీనివాస్ రెడ్డి, బి.శ్రీనివాస్,జంగనోల్ల అశోక్, చేవెళ్ల నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ కె మాణిక్యం, తలారి ప్రకాష్,బి.శ్రీనివాస్, పడాల రాములు, బురాన్ సత్తయ్య, సున్నపు నర్సింలు, బ్యాగరీ భాస్కర్, బాగరి చంద్రయ్య , మధ్యల రామచంద్రయ్య, సున్నపు అంతయ్యలి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోండి: చేవెళ్ల వ్యవసాయ అధికారి తులసి



చేవెళ్ల,జులై 12 (ప్రజాపాలన): రైతు భీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయాధికారి తులసి ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు 2023 సంవత్సరం భీమా కోసం 2023 జూన్ 18 వ తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాస్ బుక్‌ల రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు గాను వయో పరిమితి 18ఏండ్ల నుంచి 59ఏండ్ల వయసు ఉన్న రైతులు అర్హులని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలతో మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ విస్తరణ అధికారికి నేరుగా అందజేయలని వివరించారు. జూలై 10 నుండి వచ్చే నెల ఆగస్టు 5 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తులసి సూచించారు.రైతు భీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయాధికారి తులసి ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు 2023 సంవత్సరం భీమా కోసం 2023 జూన్ 18 వ తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాస్ బుక్‌ల రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు గాను వయో పరిమితి 18ఏండ్ల నుంచి 59ఏండ్ల వయసు ఉన్న రైతులు అర్హులని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలతో మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ విస్తరణ అధికారికి నేరుగా అందజేయలని వివరించారు. జూలై 10 నుండి వచ్చే నెల ఆగస్టు 5 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తులసి సూచించారు.

## తాడికల్ లో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



శంకరపట్నం జూలై 12 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తాడికల్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం కాంగ్రెస్ శ్రేణులు కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిదుంపల రంజిత్ కుమార్**




మంచిర్యాల టౌన్, జూలై 12, ప్రజాపాలన: మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి చెపుతున్న ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బందు చేపట్టి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం దాసరి రాజేశ్వరి దాగం రాజారాం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని మేము వ్యతిరేఖిస్తున్నం పెంచిన గౌరవ వేతనాన్ని నెలలు గడిచిన ప్రభుత్వం ఇప్పటిదాకా చెల్లించలేదు జీవో నంబర్ 08 ప్రకారం పెరిగిన వేతనాలను ఏరియార్స్ తో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్ సీఐటీయు జిల్లా నాయకులు బుచ్చన్న కాంతమ్మ పద్మ అంజలి అరుణ లక్ష్మి గట్టమ్మా పోసాక్క భాగ్య రఫియా అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన పవర్ ప్లాంట్ యాజమాన్యం మొండి వైఖరి నశించాలి: కార్మిక సంఘం నాయకులు



మంచిర్యాల టౌన్, జూలై 12, ప్రజాపాలన: శాలివాహన పవర్ ప్లాంట్ యాజమాన్యం మొండి వైఖరి నశించాలని బుధవారం రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శాలివాహన పవర్ ప్లాంట్ గేటు ముందు కార్మికులు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్ మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన కంపెనీ పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ముగిసిందని, యాజమాన్యం కంపెనీని మూసి వేయగా అప్పటినుండి కార్మికులకు రావాల్సిన వేతనాలు బోనసు లు ప్లాంటు మూసివేత బెనిఫిట్స్ ఇరవై సంవత్సరాలుగా ఈ కంపెనీలో పనిచేస్తే మధ్యంతరంగా కార్మికులను రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రతి కార్మికునికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులకు న్యాయం జరిగే వరకు, మంచిర్యాల శాలివాహన పవర్ ప్లాంట్ ముందు కాకుండా హైదరాబాదులోని యాజమాన్యానికి సంబంధించిన విద్యా సంస్థల ముందు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు శెట్టి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సగుర్తి ఆనందరావు కాయతి శ్రీనివాస్ ఎస్ తిరుపతి కే బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 12) : డిమాండ్ల సాధన కోసం జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మద్దతు తెలిపారు. ఆసిఫాబాద్ లోని సమీకృత కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె బుధవారం నాటికి ఏడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా దుర్గం దినకర్ దీక్షకులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా రూ 8,500 ల వేతనం నిర్ణయించిన ప్రభుత్వం మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకొచ్చి ఎంతోమంది కార్మికులను బలిగొన్నారని అన్నారు. తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కార్మికులు పారిశుధ్యం, వీధిలైట్లు, మంచినీటి సరఫరా, కారోబర్లు, తదితర కేటగిరిలలో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరికాదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నుండి పంచాయతీ సెక్రెటరీ వరకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని నేపథ్యంలో తప్పని పరిస్థితిలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. సమ్మెలో ఉన్న కార్మికులను అధికారులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు పాడుపడడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల గ్రామపంచాయతీ కార్మికుల పక్షాన పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అన్నారు. కార్మికులసమస్యల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు కేవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్, శంకర్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కరెంటు బూటకం

ఎర్రుపాలెం జూలై 12 (ప్రజా పాలన ప్రతినిధి ):మండల కేంద్రంలోని టీపీసీసీ సెల్ఫీ ఆదేశాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం పిసిసి అధ్యక్షునిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ సబ్స్టేషన్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలతో బుధవారం భారీ ర్యాలీ చేపట్టి విద్యుత్తు స్టేషన్ ముందు కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కాంగ్రె స్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చేమాట వట్టి బూటకు మని రైతులకు కేవలం 10 గంటలు లేదా 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేట్ విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ రైతు పేరు చెప్పి ప్రైవేట్ సంస్థల నుంచి



కమిషన్ కాజేస్తూ రైతులను మోసం చేస్తున్నటువంటి కెసిఆర్ బండారని రేవంత్ రెడ్డి బట్టబయలు చేయటం వలన జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి కాంగ్రెస్ అధికారంలో వస్తే ఉచిత విద్యుత్ ఎత్తివేస్తుందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు 9 గంటలకు ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని దేశ వ్యాప్తంగా రైతులకు 70 వేల కోట్ల ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు 12 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని వ్యాఖ్యానించారు .రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయకుండా, దళిత బంధు అందరికీ ఇవ్వకుండా, ఇళ్లనిర్మానానికి మూడు లక్షల ఆర్థిక సాయం చేయకుండా,బీసీలకు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి ఆశపెట్టి ,నిరుద్యోగ భృతి కల్పించకుండా, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఇవ్వకుండా, విశ్రాంతి ఉద్యోగుల సకాలంలో పెన్షన్ ఇవ్వకుండా, విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా ,ప్రజలనుమోసం చేస్తూ ,పాలించటం చేతగాక కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించే టీఆర్ఎస్ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏడు రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరానిదర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి,జెడ్పిటిసి సభ్యురాలు శీలం కవిత, టౌన్ కాంగ్రెస్ అధ్య క్షులు షేక్ ఇస్మాయిల్, నాయకులు కోటపాటి పాండురంగారావు, శ్రీకాంత్ రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి ,బాణావతి శ్రీను, శీలం వెంకటరామిరెడ్డి, సూరం శెట్టి రాజేష్, నాగిరెడ్డి, శ్రీనివాసరావు ,సర్పంచి మారాబత్తుల మోహన్ రావు, వెర్రు వెంకటరావు వేమిరెడ్డి, అరవింద్ రెడ్డి, షేక్ జానీ పాషా,వడ్లకుంట బాబు,దేవరకొండ శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, ఉపసర్పంచి దేవరకొండ అనిల్ కుమార్, శివ, సామల నర్సిరెడ్డి, పార్శపు ప్రసాద్, దేశపు జమలయ, రోశయ్య, తిప్పా బత్తిన మేరీ చెన్నయ్య, దేవరకొండ ఏడుకొండలు ,దేవరకొండ సుధా కర్, తల్లపురెడ్డి రామిరెడ్డి, వేమిరెడ్డి వెంకట్రెడ్డి, రవి, రాంబాబు,ఎం వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, పాముల లక్ష్మణరావు, బి అనిల్ ,కనకరత్నం, కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయం..: మంత్రి నిరంజన్ రెడ్డి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 12: రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన, సాహసోపేత నిర్ణయం వల్ల తెలంగాణ రాష్ట్రంలో 2845 గ్రామ పంచాయతీ తాండాల్లో 1.50 లక్షల మందికి 4.35 లక్షల ఎకరాలు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం భారత దేశంలోనే ఒక రికార్డుగా అభివర్ణించారు. బుధవారం వనపర్తి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాకు చెందిన గిరిజన లబ్ధిదారులకు పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనులు అటవీ ప్రాంతంలో ఉంటూ దశాబ్దాల కాలంగా పోడు భూమిని సాగు చేసుకుంటూ భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారన్నారు. అలాంటి గిరిజనులు తమ భూమి దక్కుతుందో లేదో అనే బెంగ నిత్యం పెట్టుకుని జీవించే వారని గుర్తుచేశారు. గిరిజన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయం వల్ల అటవీ హక్కుల పత్రాన్ని అర్హులైన వారందరికీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఈ నిర్ణయాన్ని ఎవరు ప్రశ్నించకుండా అటవీ శాతాన్ని హరితహారం ద్వారా మొక్కలు నాటి ఏడు శాతం అటవీని పెంచడం జరిగిందన్నారు. ఇకముందు గిరిజనులు ఎవరు కొత్తగా చెట్లు నరకకుండా హామీ పత్రం తీసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనా సరైన సర్వే చేయకుండా లేదా సరైన పత్రాలు సకాలంలో చూపించడంలో జాప్యం జరిగి అర్హత ఉండి పట్టాలు రాని వారికి మరోమారు సర్వే చేయించి అర్హులైన వారందరికీ పోడు పట్టాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టలు రానివారు ఎలాంటి బెంగ పెట్టుకోకుండా నిశ్చింతగా ఉండాలని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు వస్తాయని తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతులు ఎకరాకు 15 చెట్లు చొప్పున పెంచాలని, తద్వారా అడవిని సంరక్షించాలని కోరారు. చెట్లు పెంచితెనే జీవకోటికి మనుగడ అని అవి మనుషులకు ప్రాణవాయువు అందిస్తుందన్నారు. తండాల్లో నాగరికత పెరిగి ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని అభివృద్ధి చెందారని దానికి కారణం వారిలో ఉన్న కష్టపడే తత్వమని అభినందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు పోడు భూమి ఒక ప్రధాన సమస్యగా ఉండేదని, పోడు సాగుచేసుకునే రైతులకు అటవీ శాఖ ద్వారా ఆంక్షలు ఉండేది అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్దాల గిరిజన రైతుల కల నెరవేర్చిందని, గిరిజన పోడు రైతులకు అటవీ హక్కుల పత్రం జారి చేయడం జరిగిందన్నారు. ఇకమీదట పోడు పట్టాల రైతులకు సైతం రైతుబంధు రైతు బీమా లభిస్తుందని అందువల్ల వడ్డీ వ్యాపారం చేసే దళారుల చేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. ఎవరైనా రైతులు వాణిజ్య పంటలు సాగు చేస్తే బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు సైతం లభిస్తుందన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులకు ఎంత సంతోషం ఉందో అంతకంటే ఎక్కువ సంతోషం ప్రభుత్వానికి ఉందని తెలియజేశారు. ఎవరైనా అర్హులు పోడు పట్టాలు రాకుండా మిగిలిపోయి ఉంటే వారికి సైతం పోడు పట్టాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఏళ్ల తరబడి పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు క్షేత్రస్థాయిలో గ్రామ స్థాయి, మండల స్థాయిలో కమిటీలు పరిశీలన చేసి చివరగా జిల్లా స్థాయి కమిటీ ద్వారా 415 మంది రైతులకు, 481ఎకరాల భూమికి ఆర్.ఒ.ఎఫ్.ఆర్. అటవీ హక్కుల పత్రం పొందేందుకు అర్హులుగా నిర్ధారించడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో సాగు నీరు, తాగు నీరు పుష్కలంగా ఉన్నందున వలస పోయిన వారు తిరిగి తమ స్వస్థలాలకు చేరుకొని వ్యవసాయం, ఇతర వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఇకముందు కూడా జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కోరారు. పోడు పట్టాలు పొందిన లబ్దిదారులకు రైతు బంధు, రైతు బీమా పొందేందుకు అర్హులు అని తెలియజేశారు. పోడు పట్టాలు పొందిన గిరిజన మహిళా రాజపేట మండలం పెద్దతాండ మహిళా రైతు కాత్రావట్ ధర్మాని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల మా కల నేడు సాకారం చేసినందుకు, ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్. ఒ నవీన్ రెడ్డి, డి.టి.డి. ఒ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, ఘనపూర్ ఎంపిపి కృష్ణా నాయక్, జడ్పీటిసి సామ్య నాయక్, ఎంపిటిసి ధర్మ నాయక్, సర్పంచ్ పిన్యా నాయక్, జాత్రు నాయక్ , అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో విద్యాసంస్థలు సంపూర్ణగా బంద్

**విద్యార్థి సంఘాల నిరసన, డిఆర్ఓ కు వినతి**




ఆసిఫాబాద్ జిల్లా జులై12 (ప్రజాపాలన ) : వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ కు జిల్లా కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలలో, సంపూర్ణంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,డిఆర్ఓ రాజేశం కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సతీష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలు నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న నేపంతో కొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతిస్తూ, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, 2 జతల యూనిఫామ్స్ అందించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మన ఊరు –మన బడి బస్తీ పథకాన్ని అన్ని స్కూళ్లకు వర్తింపజేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, తదితర డిమాండ్లతో విద్యా సంస్థలు బంద్ పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిసేల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినేకర్, పిడిఎస్యు నాయకులు విలాస్, శ్యామ్ రావు, హరిచంద్ర ప్రసాద్, రాజ్ కుమార్, టీకానంద్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**గురువారం 13, జులై 2023**

# ఎన్నికల వేళ అంతకు మించి ఏముంది?

జాతీయ ఆదాయంలో పౌరులు అందరికీ సమాన భాగం లభించినప్పుడే దేశాలు వర్ధిల్లుతాయి. అభివృద్ధి అవకాశాలు సమానంగా అందిపుచ్చుకునే దేశాల నుంచి వలసలు సాధారణంగా ఉండకపోవడానికి కారణం అదే. ఇటువంటి నేపథ్యమున్న పాశ్చాత్య లేదా గల్ఫ్ రాజ్యాల నుంచి ఇతర దేశాలకు ఉపాధి వలసలు అతి అరుదు. అయితే జీవనోపాధి అవకాశాలు లేకపోవడంతో మెరుగయిన జీవన ప్రమాణాల కోసం వలస వెళ్ళడం సహజం. అందరికీ సమాన ఆవకాశాలను కల్పించడం ద్వారా ఉపాధి వలసలను నివారించి, ప్రగతిశీల, సంపన్న సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో భారత గణతంత్ర రాజ్య నిర్మాతలు రాజ్యాంగంలో కొన్ని నిర్దేశాలు చేశారు. పేదరికం తాండవిస్తున్న దేశంలో ఆర్థిక అసమానతలను తొలగించి అందరికీ సమాన హక్కుల కల్పనకు చట్టబద్ధంగా కృషి చేయాలని వారు అభిలషించారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఆదేశిక సూత్రాలు సమస్త ప్రపంచానికి ఒక స్ఫూర్తి, దిక్సూచి, ఒక ఆశాకిరణం. భూమిపై హక్కు, గౌరవప్రదమైన ఉద్యోగావకాశాలు, గౌరవప్రదమైన జీవితాన్ని నిర్మించుకునేందుకు అవసరమైన వేతనం తదితర సమాన ఆవకాశాలను చట్టబద్ధంగా కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ఆదేశిక సూత్రాలు లక్ష్యిస్తున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్ -యూసీసీ) కూడ ఈ ఆదేశిక సూత్రాలలో ఒకటి.ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ఉపకరించే ఇతర ఆదేశిక సూత్రాలతో పోల్చితే ప్రాధాన్యం లేకున్నా రాజకీయ కారణాల వలన మొదటి నుంచీ ఉమ్మడి పౌరస్మృతి అనేది అత్యంత వివాదస్పద అంశంగా ఉంది. రాజ్యాంగ సభలో టంగుటూరి ప్రకాశం పంతులుతో సహా పలువురు సభ్యులు యూసీసీని వ్యతిరేకించారు. ఉమ్మడి పౌరస్మృతిలో ప్రధానంగా వివాహాలు, విడాకులు, వారసత్వ హక్కులు, దత్తత అనే అంశాలు కీలకం. వ్యక్తిగత జీవనానికి సంబంధించిన సున్నితమైన ఈ అంశాలు ఆయా ధార్మిక ఆచారాల ప్రకారం జరుగుతాయి. ఏ రకమైన ఆచార వ్యవహారాలను పాటించడం అనేది ప్రజల అభీష్టం. ప్రాంతాలు, మతాలు, కులాలు, తెగల మధ్య ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు వైవిధ్యభరితంగా ఉంటాయి. ఈ ఆచార వ్యవహారాలలో ఏమైనా వివక్షపూరితమైనవి ఉంటే వాటిని తొలగించే హక్కు ప్రభుత్వానికి ఉంది. ఉదాహరణకు ముస్లిం, క్రైస్తవ మతాచారాలలో విడాకులకు సంబంధించి ఉన్న కొన్ని ప్రధాన లొసుగులను ప్రత్యేక చట్టాల ద్వారా తొలగించడం జరిగింది. స్వపరిపాలన ప్రారంభమై ఏడు దశాబ్దాలు దాటినా దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అంటూ అమలులోకి రాలేదు. జీఎస్టీ ఉన్నా ఇప్పటికీ పన్నుల విధానంలో ఏకీకరణ లేదు. పెట్రోలు ధరలు ఒకో రాష్ట్రంలో ఒకో విధంగా ఉండడమే ఇందుకొక ఉదాహరణ. అదే విధంగా, హిందూ అవిభక్త కుటుంబ (హిందూ అన్ డివైడెడ్ ఫ్యామిలీ హెచ్‌యూఎఫ్) విధానం ద్వారా ఆదాయపు పన్ను ఆదా ప్రయోజనాలు, దాని దుర్వినియోగం గురించి ఎవరు మాట్లాడడం లేదు. ఒక వైపు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమవుతుండగా మరో వైపు అదే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పేర ఆదాయపు పన్ను రాయితీ ప్రయోజనాలు పొందే వారి సంఖ్య పెరిగిపోతోంది. తత్ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం సంభవిస్తోంది. అడవి బిడ్డలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా జల్ జంగల్ జమీన్ అడిగిన సందర్భంగా జరిగిన ఇంద్రవెల్లి కాల్పుల దుర్ఘటన, ఆదివాసులకు ఇంకా గుర్తుంది. తమిళనాట జల్లికట్టు ఆ రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా నిలిచింది. భిన్నత్వంలో ఏకత్వానికి తూట్లు పొడిచే ప్రయత్నమే మణిపూర్ తాజా గాయాలు. విద్య, వైద్య సదుపాయాలు కూడ ఆదేశిక సూత్రాలలో భాగంగా ఉండగా కీలకమైన ఈ రెండు సేవలు నానాటికి ప్రియమవుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.మనిషికి కావల్సింది కూడు, గూడు, గుడ్డ. ఇందులో మతాలకు ఎలాంటి ఆస్కారం లేదు. రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు కూడ ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నాయి. కానీ కీలకమైన ఈ అంశాలను వదిలి ఉమ్మడి పౌరస్మృతి (అధికరణ 44)పై మాత్రమే రచ్చ జరుగుతోంది. ఉమ్మడి పౌరస్మృతిని రాజకీయ పరిభాషలో విశదీకరించాలంటే సామాన్యులను పీడిస్తున్న ఆర్థిక సమస్యల నుంచి దృష్టి మరల్చడమే. కొన్ని వర్గాలు ప్రత్యేకించి, ముస్లింల సంప్రదాయక జీవన విధానంలో జోక్యం చేసుకోవడం ద్వారా దాన్ని ఒక మతపరమైన సమస్యగా మార్చి రాజకీయ పబ్బం గడుపుకోవడమే అన్న విషయాన్ని గమనించాలి. కనీస ప్రతిపాదిత ముసాయిదా ప్రతి సైతం లేని అంశంపై ముస్లింలు సైతం ఉలిక్కిపడి నిరసన బాటను ఎంచుకోవడం బీజేపీకి మరింత సులభతరమైంది. ఎన్నికల వేళ అంతకు మించి కావల్సింది ఏముంది? మనకు కావల్సింది ఉపాధి, ఇల్లు, విద్య కానీ ఊరిలో ఎక్కడో ఒక మూలలో మస్జిదు వీధిలో ఉండే ఒక ముస్లిం తన నాలుగు గోడల మధ్య ఏ రకంగా బ్రతుకుతున్నాడనేది కాదు. ఇస్లాం అధికారిక మతంగా ఉన్న దుబాయిలో ముస్లిమేతరులకు వారి ఆచార వ్యవహారాల మేరకు వివాహాలు, విడాకులు, వారసత్వం సంబంధిత వివాదాలు పరిష్కరించడానికి ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేస్తూ పురోగమించడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో వసుధైక కుటుంబకం భావనను శిరసావహిస్తున్న భారత్‌ను అందుకు భిన్నంగా తిరోగమన దిశలో తీసుకువెళ్లే ప్రయత్నం బాధాకరం.

# స్వీడన్ నాటో సభ్యత్వానికి మెలిక పెట్టిన టర్కీ !

తమ దేశంలో వేర్పాటు వాదులు, కర్దిష్ వర్కర్స్ పార్టీ వంటి ఉగ్రవాదులను స్వీడన్ బలపరస్తున్నదని, ఖురాన్ దహనంతో సహా ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలను అనుమతించిన కారణంగా తాము అంగీకరించేది లేదని గతంలో టర్కీ ప్రకటించింది. ఇప్పుడు తమకు ఐరోపా సమాఖ్యలో సభ్యత్వానికి లంకె పెట్టింది. టర్కీని సంతుష్టీకరించేందుకు స్వీడన్ ఉగ్రవాద చట్టాల్లో మార్పు చేసింది. వాటితో టర్కీ సంతృప్తి చెందలేదు. ఐరోపా సమాఖ్య తలుపులు తెరుస్తారేమోనని ఐదు దశాబ్దాలుగా గుమ్మం ముందు పడిగాపులు కాస్తున్నాం. సమయం వచ్చింది గనుక చెబుతున్నా మాకు సమాఖ్యలో సభ్యత్వానికి అంగీకరిస్తే మేము నాటోలో స్వీడన్ ప్రవేశానికి అడ్డుతొలుగుతామని టర్కీ అధ్యక్షుడు రిసెప్ తాయిప్ ఎర్డోవాన్ సోమవారం నాడు మెలిక పెట్టాడు. లిథువేనియా రాజధాని విలినస్‌లో మంగళ, బుధవారాల్లో జరగనున్న నాటో కూటమి వార్షిక సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లే ముందు టీవీలో చెప్పాడు. ఆదివారం నాడు తాను అమెరికా అధినేత జోబైడెన్‌తో చర్చలు జరిపినపుడు ఈ అంశాన్ని స్పష్టం చేసినట్లు కూడా వెల్లడించాడు. ఈ అనూహ్య ప్రకటనతో పశ్చిమ దేశాలు కంగారు పడ్డాయి. ఇలా వివాదపడితే అంతిమంగా రష్యా అధినేత వ్లదిమిర్ పుతిన్ లబ్ధి పొందుతాడంటూ నష్ట నివారణకు పూనుకున్నాయి. మరోవైపున సోమవారం నాడే విలినస్‌లో ఎర్డోవాన్–స్వీడన్ ప్రధాని క్రిస్టెర్‌సన్ భేటీ జరిగింది. తరువాత స్వీడన్‌కు చారిత్రాత్మక క్షణం అంటూ తమ దేశ టీవీలో ప్రకటించినట్లు వార్తలు వచ్చాయి. కొత్త మెలిక తప్ప గతంలో విధించిన షరతులను టర్కీ పునరుద్ఘాటించలేదు గనుక మద్దతు ఖాయం అని భావించిందా లేక ఎర్డోవాన్ విలినస్ చేరుకున్న తరువాత తెరచాటు మంత్రాంగం ఏదైనా జరిగిందా అన్నది ఇది రాస్తున్న సమయానికి వెల్లడి కాలేదు. వైఖరిని మార్చుకున్నట్లు టర్కీ నుంచి ఎలాంటి సూచనా లేదు. విలినస్ సమావేశాల్లో స్వీడన్ ప్రవేశానికి ఆమోద ముద్ర కూడా ఎజెండాలో ఉంది. టర్కీ దానికి మోకాలడ్డటంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పోరు ముగిసేంత వరకు నాటోలో ఉక్రెయిన్ చేరకూడదని అమెరికా అధినేత జో బైడెన్ చేసిన ప్రకటన కూడా తలనొప్పిగా మారింది. టర్కీ షరతులను తాము అంగీకరించేది లేదని ఐరోపా సమాఖ్య ప్రకటించగా స్వీడన్‌కు ఆమోదం తెలిపితేనే తాము ఎఫ్ 16 యుద్ధ విమానాలను టర్కీకి విక్రయిస్తామని అమెరికా మెలిక పెట్టింది. "ముందు ఐరోపా సమాఖ్యలో టర్కీ చేరికకు మార్గాన్ని సుగమం చేయాలి, తరువాత ఫిన్లండ్ మాదిరి స్వీడన్‌కూ మేము దారి ఇస్తాము. మేము 50 సంవత్సరాలుగా గేటు ముందు వేచి చూస్తున్నాం, నాటో లోని దేశాలన్నీ దాదాపు సమాఖ్యలో సభ్యులే" అని ఎర్డోవాన్ చెప్పాడు. తమ దేశంలో వేర్పాటు వాదులు, కర్దిష్ వర్కర్స్ పార్టీ వంటి ఉగ్రవాదులను స్వీడన్ బలపరస్తున్నదని, ఖురాన్ దహనంతో సహా ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలను అనుమతించిన కారణంగా తాము అంగీకరించేది లేదని గతంలో టర్కీ ప్రకటించింది. ఇప్పుడు తమకు ఐరోపా సమాఖ్యలో సభ్యత్వానికి లంకె పెట్టింది.


టర్కీని సంతుష్టీకరించేందుకు స్వీడన్ ఉగ్రవాద చట్టాల్లో మార్పు చేసింది. వాటితో టర్కీ సంతృప్తి చెందలేదు.ప్రపంచ రాజకీయాల్లో టర్కీ అనుసరిస్తున్న విధానాలే దానికి అమెరికా యుద్ధ విమానాల విక్రయం, ఐరోపా సమాఖ్యలో చేర్చుకొనేందుకు ప్రధాన ఆటంకాలుగా ఉన్నాయి. తాజా పరిణామాలకు వస్తే 2016లో ఎర్డోవాన్‌ను పదవి నుంచి దించేందుకు ఒక విఫల కుట్ర జరిగింది. తరువాత తన పదవిని సురక్షితం కావించుకొనేందుకు చేసిన రాజ్యాంగ సవరణలతో మానవ హక్కులు, సమర్ధిస్తున్నట్లు నాటో ప్రధాన కార్యదర్శి జేన్స్ స్టోల్టెన్‌బర్గ్ చెప్పాడు. స్వీడన్ చేరికను టర్కీ బలపరుస్తుందని కూడా అన్నాడు. ఎర్డోవాన్ మెలిక పెట్టినప్పటికీ ఇప్పటికీ ఆమోదించే అవకాశం ఉందనే ఆశాభావం వెల్లడించాడు. విస్తరణకు సంబంధించి 2022 నివేదికలో సమాఖ్య పేర్కొన్న అంశాలు టర్కీ చేరిక అంత తేలిక కాదని స్పష్టం చేస్తున్నాయి. అక్కడ ప్రజాస్వామ్యం క్షీణిస్తున్నదని, చట్టబద్దపాలన, ప్రాథమిక హక్కులు, స్వతంత్ర న్యాయ వ్యవస్థల గురించి తీవ్ర ఆందోళన వెల్లడించింది.గ్రీసును బెదిరించకుండా ఉ గనుక చేర్చుకుంటే మేమంతా యుద్ధంలో ఉన్నట్లే అవుతుంది. ఇప్పుడే ఓటింగ్ జరపాలనటం అపరిపక్వత అవుతుంది, ఒక దేశాన్ని చేర్చుకోవాలంటే ప్రజాస్వామీకరణతో సహా కొన్ని అర్హతలు ఉండాలి అని కూడా బైడెన్ చెప్పాడు. జర్మనీ కూడా అమెరికా వైఖరితో ఏకీభవిస్తోంది. నాటో నిబంధన ఐదును పరీక్షించే అవకాశం పుతిన్‌కు ఇవ్వకూడదని జర్మనీ కోరుకొంటోందని ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఉక్రెయిన్‌కు తక్షణమే నాటో సభ్యత్వం అన్న చర్చ అసంగతం, దానికి



చట్టపరమైన ఆటంకాలను కల్పిస్తున్నట్లు వాటిని తొలగించి నిబంధనలన్నింటినీ పూర్తి చేస్తేనే చేర్చుకుంటామని సమాఖ్య చెబుతోంది. వీటి కంటే పుతిన్‌తో స్నేహం, ఇతర అంశాలు ప్రధానంగా పని చేస్తున్నాయని చెప్పవచ్చు. సిరియాలో పశ్చిమ దేశాలు మద్దతు ఇస్తున్న కిరాయి మూకలు, ఉగ్రవాదులను అణచేందుకు రష్యా తోడ్పడుతున్నది, దానికి టర్కీ మద్దతు ఇస్తున్నది. ఉక్రెయిన్ సంక్షోభాన్ని సృష్టించింది, దాన్ని కొనసాగించాలని చూస్తున్నది పశ్చిమ దేశాలు కాగా తాను మధ్యవర్తిగా ఉంటానని టర్కీ ముందుకు రావటం వాటికి సుతరామూ ఇష్టం లేదు. టర్కీకి అవసరమైన మిలిటరీ పరికరాలను నాటో, అమెరికా నుంచి కొనుగోలుకు వీల్లేకుండా ఆంక్షలు విధించారు. సిరియా నుంచి ఐరోపాకు వచ్చే 40 లక్షల మంది కాందిశీకులను రాకుండా చేసినందుకు ఇప్పటి వరకు ఐరోపా సమాఖ్య బిలియన్ల మేర యూరోలను అందచేసింది. మరో ఆరు బిలియన్లను అందచేసేందుకు కుదిరిన ఒప్పందాన్ని టర్కీ నిలిపివేసింది. ఐరోపా సమాఖ్య తల మీద తుపాకి గురిపెట్టినట్లుగా తమ షరతులను అంగీకరించకపోతే ఇతర ఐరోపా దేశాలకు కాందిశీకుల వరద పారిస్తామని టర్కీ బెదిరిస్తున్నది. ఈ పూర్వరంగంలో స్వీడన్ సభ్యత్వాన్ని అవకాశంగా తీసుకొని తన ప్రయోజనాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నది. ఎర్డోవాన్ పెట్టిన మెలికను ఐరోపా కమిషన్ తిరస్కరించింది. స్వీడన్ నాటోలో, టర్కీ ఐరోపా సమాఖ్యలో చేరటం రెండూ వేర్వేరని, సమాంతరంగా జరుగుతున్న పరిణామాలు గనుక ఒకదానికి మరొకదాన్ని పోటీ పెట్టరాదని ప్రతినిధి దానా సిపినాంట్ స్పష్టం చేసింది. జర్మన్ ఛాన్సలర్ షుల్జ్ కూడా ఆ వైఖరిని బలపరిచాడు. టర్కీ కోర్కెను తాను ండేట్లైతే, నాటోలో స్వీడన్ చేరికను ఆమోదిస్తే తాము టర్కీకి ఎఫ్ 16 విమానాలను విక్రయించేందుకు సిద్ధమే అని అమెరికా గతంలో సందేశం పంపింది. విలినస్‌కు బయలుదేరిన జో బైడెన్ ఆదివారం నాడు విమానం నుంచే ఎర్డోవాన్‌తో గంటసేపు సంభాషించినప్పటికీ ఎలాంటి పురోగతి లేదని అమెరికా అధికారవర్గాలు చెప్పినట్లు వార్తలు. గ్రీసు పట్ల శత్రుత్వం, రష్యా నుంచి క్షిపణి రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు టర్కీ నిర్ణయించినందున ఎఫ్-16 విమానాలను విక్రయించకూడదని గతంలో అమెరికా నిర్ణయించింది. ఇప్పుడు ఒక అడుగు దిగివచ్చినట్లు కనిపిస్తోంది. స్వీడన్ చేరికకు మద్దతు ఇస్తే టర్కీకి విమానాలు విక్రయించేందుకు అమెరికా పార్లమెంటు ఆమోదించవచ్చని వార్తలు వచ్చాయి. వాటిని తమకు వ్యతిరేకంగా వినియోగించరాదని గ్రీసు డిమాండ్ చేస్తోంది. ఏజియన్ సముద్ర జలాల్లో నౌకా సంచార హక్కుల గురించి వివాదం ఉంది. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తూ రోజూ తమ దీవుల మీదుగా విమానాలు ఎగురుతున్నట్లు గ్రీసు చెబుతున్నది. ఆ దీవుల మీదుగా ఎఫ్16 విమానాలను అనుమతించకూడదని ఆరుగురు అమెరికన్ ఎంపీలు తమ విదేశాంగ మంత్రికి లేఖలు రాశారు. విలినస్ నాటో వార్షిక సమావేశాల్లో ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధ సాయం గురించి తప్ప నాటోలో ప్రవేశం మీద ఎలాంటి నిర్ణయమూ తీసుకొనే అవకాశం లేదు. అక్కడ పోరు ముగిసిన తరువాతే దాన్ని గురించి పరిశీలిస్తామని జో బైడెన్ సిఎన్ఎన్ టీవీతో చెప్పాడు. నాటో కుటుంబంలో ఉక్రెయిన్‌ను చేర్చుకోవాలా వద్దా అనే అంశం మీద సభ్యదేశాల్లో ఏకీభావం లేదని కూడా అన్నాడు. ఇప్పుడు చేస్తున్న మంచిని మరచి దీని గురించి చర్చను అనుమతించటం విచారకరం. ఎవరూ ఇప్పటికిప్పుడు నాటోలో చేరాలని గట్టిగా చెప్పటం లేదు, దానికి తగిన మార్గం గురించి మాట్లాడుతున్నాం, ఇప్పుడు ఎలా సాయం చేయాలా అని ఆలోచిస్తున్నాం. దీని గురించి గాక సభ్యత్వం గురించి చర్చ పెట్టటం అంటే సమావేశాన్ని పక్కదారి పట్టించటమే, పశ్చిమ దేశాల్లో విబేధాలు ఉన్నట్లు అని చెప్పటమే, దీన్ని రష్యా స్వాగతిస్తుందని నాటో అధికారులు చెప్పినట్లు మీడియా పేర్కొన్నది.తమను వెంటనే నాటోలో చేర్చుకోవాలని, ఆధునిక అస్త్రాలను పెద్ద ఎత్తున సరఫరా చేయాలని ఉక్రెయిన్ డిమాండ్ చేస్తున్నది. అదే గనుక జరిగితే ఉక్రెయిన్ సంక్షోభ స్వభావమే మారిపోతుంది. పుతిన్ మీద నేరుగా ఆ కూటమి సేనలు యుద్ధానికి దిగవచ్చు. రష్యా దాడులకు దిగక ముందున్న పరిస్థితి వేరు, తరువాత తమ ప్రాంతాలను ఆక్రమించుకున్నందున నాటో సభ్యత్వం ఇవ్వాలని గతేడాది సెప్టెంబరులో జెలెన్‌స్కీ దరఖాస్తు చేశాడు. అనేక దేశాలు అందుకు మద్దతు తెలిపినా అమెరికా, జర్మనీ సిద్ధం కాలేదు. కొన్ని ప్రాంతాలు ఉక్రెయిన్ నుంచి వేరుపడి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. క్రిమియా ద్వీపం తమదే అంటూ 2014 లోనే రష్యా స్వాధీనం చేసుకుంది. మరికొన్ని ప్రాంతాలు ఇప్పుడు దాని ఆధీనంలో ఉన్నాయి, అటువంటపుడు మధ్యలో సభ్యత్వం ఇవ్వటం, గతం నుంచి వర్తింపచేసి ఎదురు దాడులకు పూనుకోవటం నాటో ఐదవ ఆర్టికల్ నిబంధన పరిధి లోకి రాదని చెబుతున్నారు. దాన్ని సవరించి నాటోలో చేర్చుకొని రష్యాతో నేరుగా తలపడేందుకు నాటో కూటమి ప్రస్తుతం సిద్ధంగా లేదన్నది స్పష్టం.

# మనం చేయాల్సింది !?

అక్కడ కాసేది ఎండకాదుఅధికారం,
అక్కడి ఆకాశంలో విహరించేది
మదము మత్తు కలగలిసిన 'రొచ్చుమబ్బు'
బాకీపడ్డ చినుకులకోసం ప్రార్థించే చెమటపూలచెట్టు మీద
విసర్జనమలినజలాన్ని కురిపిస్తుందది నిర్లజ్జగా
అవమానం చెట్టుకి కాదు
తలవొంచుకోవాల్సింది చెట్టూ కాదు
అది సతత హరితఛత్రం,
దానికి తలవంపులేమిటి?
నేరం వర్షించిన మర్మావయానిదా?!
ఛీకొట్టాల్సింది విశాలనిర్మల వినీలాకాశాన్నా?!
నిందించాల్సిందీ.. నిలదీయాల్సిందీ
మూత్రమేఘాన్ని వెంటేసుకు తిరిగే పోకిరి గాలిపోగును
మూఢంలో ఉరుములహామీలతో ఆకాశాన్ని ఆవరించి
కార్తీకంలో పట్టుపీతాంబరాల్లా రెపరెపలాడుతుంటాయవి
చేసేది గర్జనల శుష్కవాగ్దానాలే తప్ప
జలధారల్ని వర్షించవుగాక వర్షించవవి
కాషాయవర్ణమేఘమాలను కాదు వానకోసం అర్థించాల్సింది,
కరిసమూహాల్లాంటి కారుమబ్బుల్ని
చెట్టుమొదట్లో మోకరిల్లాల్సిందెవరు?
మూత్రవర్షం కురిపించిన మదోన్మత్త పోకిరిమేఘం కదా!
మేఘాధిపతినని వొచ్చి కన్నీటితో కడగడమొక నాటకమని
ప్రతిచెట్టుకీ పుట్టకీ రాయకీ రప్పకీ తెలుసును
అదొక ప్రచార పటాటోపం..అధికారార్భాటం
నాటకంలో కీలకమైన అంతర్భాగం
ఎప్పుడో ఒక సందెవేళ నారింజరంగులు వెలిసిపోతాయి
చీకటిపాలనకు తెరపడుతుంది
మనం చేయవలసిందల్లా
ఉచ్చుమబ్బేదో.. వర్షమేఘమేదో గుర్తించడమే.




– లాంగుల్య

## అక్రమ ఇసుక లారీలను పట్టుకున్న బోనకల్ ఎస్సై

### చట్టపరమైన చర్యల కొరకు మైనింగ్ శాఖ అధికారులకు అప్పగింత



బోనకల్ జూలై 12 ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్ర నుండి తెలంగాణకు గత 6 నెలల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలను బుధవారం తెల్లవారుజామున సమాచారం అందుకున్న బోనకల్ ఎస్సై బోల్లెద్దు సాయికుమార్ అక్రమ రవాణా చేస్తున్న 3 ఇసుక లారీలను పట్టుకున్నారు. అనుమతులు లేకుండా ఓవర్ లోడ్ తో ప్రతిరోజు రాత్రి వేళల్లో ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్న తరుణంలో సమాచారం తెలుసుకున్న బోనకల్ పోలీసులు అడ్డుకొని ఎటువంటి సరైన పత్రాలు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న 03 ఇసుక లారీలను పట్టుకొని బోనకల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుకున్న ఇసుక లారీలపై చట్టపరమైన చర్యల కొరకు సంబంధిత మైనింగ్ శాఖ అధికారుల కు అప్పగించారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సైదాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు



సైదాపూర్ ప్రజా పాలన జూలై 12 కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస కోయిల రాఘవులు ఆధ్వర్యంలో సైదాపూర్ సబ్ స్టేషన్ వద్ద కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. రాఘవులు మాట్లాడుతూ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను టిఆర్ఎస్ ప్రభుత్వం వక్రీకరించిందన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరంతర విద్యుత్తు ఇచ్చిందన్నారు తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు అండగా ఉంటామన్నారు ఖబర్దార్ బి ఆర్ ఎస్ నాయకుల్లారా తెలంగాణలోఅధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంటును ఇస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య,మాజీ సర్పంచ్ దొంత సుధాకర్, మోలుగురి కొమురయ్య, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సారాబుడ్ల రాజిరెడ్డి గుళ్ళ విష్ణు, చల్లూరి రవీందర్, మీస బీరయ్య, కిషన్ నాయక్, మామిడి మల్లేష్,మాడెం రాజు, మాడెపు అరవింద్, సుంక విజయ్,గూళ్ళ ప్రేమ్ కుమార్,దొంత నవీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం


### ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

బోనకల్, జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి: మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్ బుధవారం విజయవంతం అయిందని




ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు షేక్ ఖాసిం బాజీ తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ఖాసిం బాజీ మాట్లాడుతూ ప్రవేట్ కార్పోరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, యూనివర్సిటీలో నిధులు కేటాయించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందు కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. బందును జయప్రదం చేసిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల నాయకులు సుధాకర్, నవీన్, సాయి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో నిత్య యోగ తరగతులు



శంకరపట్నం జూలై 12 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిత్య యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో యోగ శిక్షకుడు గోపు శ్రీనివాస్ రెడ్డి యోగ ఆసనాలతో పాటు ప్రాణాయామం ప్రక్రియలు చేస్తూ అభ్యాసకులకు నేర్పించారు. యోగా వల్ల మానవుడి జీవన విధానంలో అనేక రకాల మార్పులు ఆరోగ్యకరమైన శారీరక మానసిక దృఢత్వం కలుగుతుందని ఆయన తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ బారి బైక్ ర్యాలీ దిష్టిబొమ్మ దగ్ధం





బోనకల్ జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి: ఉచిత కరెంటు విషయంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం మండలంలో సిసి రోడ్లకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ముందుగా మండల పరిధిలోని రాపల్లి, జానికిపురం గ్రామాలలో సీఎం కేసీఆర్ మంజూరు చేసినటువంటి ప్రతి గ్రామపంచాయతీకి 10 లక్షల రూపాయలు ఎస్ డి ఎఫ్ ఫండ్ లో భాగంగా బుధవారం రాపల్లి, జానికిపురం గ్రామంలో మండల ప్రజా ప్రతినిధులతో కలిసి 20 లక్షల రూపాయలు అంచనా గల సిసి రోడ్లకు శంకుస్థాపన చేసారు.అనంతరం జానికిపురం గ్రామం నుండి బోనకల్ బ్రిడ్జి కింద సెంటర్ వరకు బారి బైక్ ర్యాలీ నిర్వహించి రేవంత్ రెడ్డి రైతులకు 3గంటలు కరెంట్ చాలు అని అన్న వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు కలిసి బారి బైక్ ర్యాలీను నిర్వహించి అనంతరం ఆర్ఓబి బ్రిడ్జి కింద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్స్ ప్రభుత్వ ఉన్నప్పుడు రైతుల జీవితాలతో చెలగాటం అడుకున్నదనీ, రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు, ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మాణం చేపట్టి రాష్ట్రం మొత్తం సాగునిటితో సస్యశ్యామలం చేశారనీ, హరితహారం కార్యక్రమం వలన రాష్ట్రంలో అధిక శాతం వర్షాలు పడి, రైతులకు ఉచిత కరెంటు అందజేయడం వల్ల బోర్ల ద్వారా రాష్ట్రంలో వివిధ రకాల పంటలు పండించి పంటకు కావలసిన పెట్టుబడినీ అందజేస్తూ రైతులు అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఇప్పుడు రైతులు సంతోషంగా పిల్లలను చదివించుకుంటూ కడుపునిండా అన్నం తిని ఆనందంగా ఉన్న సమయంలో కళ్ళు కుట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి అమెరికాలో జరుగుతున్నటువంటి తానా మహాసభల్లో తెలంగాణలోని రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదు 3 గంటలు కరెంటు సరిపోతుందని అన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైతులంటే ఎలా ఉంటారో రైతుల బాధలు తెలియని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తాము అని పగటికలలు కంటు అధికారంలోకి రాకముందే రైతుల నోట్లో మట్టి కొట్టే పని చేస్తున్నారని, ఇటువంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎరువుల కోసం లాఠీ దెబ్బలు పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు చేతులకు బేడీలు, నకిలి విత్తనాలు,క్యూ లైన్ లో చెప్పులు, రైతుల ఆత్మహత్యలు ఏ విధంగా జరిగేఓ మీకు తెలియనివి కాదు అని అటువంటి దుర్మార్గమైన రోజులను మరొక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం మీ అందరికీ ఉందని తెలియజేశారు. రైతులను ఆదుకుంటూ రైతుల గుండెల్లో పెద్దన్నగా ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కావాలా వస్తున్నటువంటి పథకాలను ఆపాలనే ప్రయత్నం చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని ఇంతటి గొప్ప మనసున్న సీఎం కేసీఆర్ కి,మనమందరం అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ విషయంలో రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రీకరించినందుకు నిరసనగా ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ ముందు కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు




ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధి:ఉచిత విద్యుత్ విషయంలో అమెరికాలో రేవంత్ రెడ్డి నిర్వహించిన ఎన్నారైల సమావేశంలో మాట్లాడిన మాటలను కల్వకుంట్ల తారక రామారావు వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అట్టి మాటలను రైతులు వినే పరిస్థితి లేదని లిటిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారులి. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి గారు మాట్లాడుతూ..విద్యుత్ కొనుగోళ్ళ విషయంలో అవినీతికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి తెలియజేస్తే ఈ దగుల్బాజీ కేటీఆర్ ఉచిత విద్యుత్ ఇవ్వరని గోబెల్స్ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని..రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు..వచ్చే ఎన్నికల్లో %దీ=హా% పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని..అందుకే ఇలాంటి తప్పు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు..రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా..రైతు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా..రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,వచ్చాక వరంగల్ రైతు డిక్లరేషన్ ను అమలు చేస్తామని చెప్పారు..ఇంకోసారి రేవంత్ రెడ్డి గారిపై అవాకులు చివాకులు మాట్లాడితే తరిమి కొడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్ (జెడ్పీటీసీ )..చిలుక మధుసూదన్ రెడ్డి..బింగి దేవదాస్ గౌడ్ జెడ్పీటీసీ ..కంబాలపల్లి గురునాథ్ రెడ్డి.. సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు..మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి..ఆకుల ఆనంద్ కుమార్. కొత్తపల్లి జైపాల్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు మంకాల దాసు..కొంద్రు ప్రవీణ్ కుమార్..పాండురంగారెడ్డి.. ఫిరోజ్.. బోసుపల్లి విరేష్ కుమార్..గుత్తా రాజశేఖర్ రెడ్డి.. పెద్ది గారి శ్రీకాంత్.. సుబ్బురు మల్లికా..సబ్బురు పాండు.నాతి ప్రదీప్ గౌడ్..ఎర్పుల రాజు..మజ్జిగ లక్ష్మారెడ్డి.. %చీూఖ×% నియోజకవర్గ ఇన్చార్జి నందకుమార్.. సాయి తేజ..కిరణ్..సురేష్..సోహెల్ లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



సైదాపూర్ ప్రజా పాలన జూలై 12 బొమ్మకల్ గ్రామానికి చెందిన ఎడబోయిన శ్రీపాల్ రెడ్డి కి డ్నీ అనారోగ్యం తో బాదప డు తు ఉంటే అతన్ని ఇంటి వద్ద పరమర్శించి అతన్ని హైదరాబాద్ లో మీరుగైనా చికిత్స చేయిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం %ంఎ% కాలనీలో వారం క్రితం గుండె నొప్పితో మరణించిన మోతె రమేష్ వారి కుటుంబాన్ని ఓదార్చి వారి భార్య స్వప్నకు ధైర్యానిచ్చి అండగా ఉంటానని నా వైపున భవిష్యతులో ఆధారం చూపే మార్గం కోసం ప్రయత్నిస్తానని వారి కుటుంబా నికి దైర్యం నింపారు.కమ్యూనిస్టు పార్టీ మీకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. అనంతరం గొడిశాల గ్రామానికి చెందిన సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మీడీదొడ్డి కిరణ్ కుమార్ గారి తండ్రి బక్కయ్య గుండెపోటు తో మరణించారు.వారి కుటుంబ సభ్యుల్ని ఈ రోజు పరామర్శించారు.సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కిరణ్ కుమార్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయమని కుటుంబ సభ్యులు ఆవేదన తో చాడ గారికి తెలియజేసారు.చాడ వెంకట రెడ్డి గారు కమ్యూనిస్టు పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుంది అని కార్యదర్శి కిరణ్ వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ గారు,బత్తుల బాబు గారు, గూడెం లక్ష్మి గారు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓజ్జ కొమురయ్య గారు,భాషవేణి శ్రీనివాస్ గారు,చిట్టి జితేందర్ రెడ్డి , బొల్లి ఆంజనేయులు,బుదిద సదాశివ ,మ్యాకల కిషోర్,పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,బాయి బాలయ్య,కొంకట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి తక్షణమే వారి హక్కులు ప్రభుత్వం పరిష్కరించాలి: సర్పంచ్ మంగ శ్రీనివాస్



ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్నటువంటి సమ్మెలో భాగంగా మా బండలేమూర్ గ్రామంలో పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మె కారణంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయి ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి, దుర్గంధం వస్తుంది . వర్షాకాల సీజన్ కాబట్టి వ్యాధులు రావడానికి ఆస్కారం ఉన్నది. గ్రామంలో త్రాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో, గ్రామం చుట్టుపక్కల నాటినటువంటి మొక్కలు నీరు లేక ఎండిపోతున్నాయి. సాయంత్రం వీధిలైట్లు వేయకపోవడం వల్ల గ్రామం అంధకారంలో ఉన్నది ,గ్రామస్తులు అంతా ఇబ్బందికి గురవుతున్నారు. కావున ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించి సిబ్బంది అంతా తిరిగి పనుల్లో చేరే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాం.మంచాల్ మండల్, గ్రామం బండలేమూర్, రంగారెడ్డి .

## మంచిర్యాల వైశ్య సంఘం అధ్యక్షునిగా కొత్త రాజేశం ఏకగ్రీవ ఎన్నిక



మంచిర్యాల టౌన్, జూలై 12, ప్రజాపాలన : మంచిర్యాల పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా కొత్త రాజేశం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం 2023–25 రెండేళ్ళ కాలపరిమితికి నూతన కార్యవర్గం కోసం ఎన్నికల అధికారులు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలువేరు రమేష్, జిల్లా పిఆర్ఓ కేశెట్టి వంశీకృష్ణల నేతృత్వంలో స్థానిక వైశ్య భవన్లో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఉదయం పది గంటల నుండి రెండు గంటల వరకు పట్టణ అధ్యక్ష పదవికి నామినేషన్లను ఆహ్వానించగా పట్టణంలో రైల్వే ఓవర్ వంతెన నుండి పట్టణ వీధులలో మద్దతు దారులతో ర్యాలీగా వచ్చిన కొత్త రాజేశం నామినేషన్ సమర్పించారు. నామినేషన్ పరిశీలన అనంతరం ఓకే నామినేషన్ దాఖలు కావడంతో మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా కొత్త రాజేషంను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గౌరవాధ్యక్షుడు ముక్తా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల శ్రీనివాస్, కన్వీనర్ చిలువేరు వైకుంఠం, వైశ్యభవన్ కార్యదర్శి, కౌన్సిలర్ మాదంశెట్టి సత్యనారాయణ, తాజా మాజీ అధ్యక్షుడు దొంతుల ముకేష్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిగా ఎన్నికల అధికారులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన మంచిర్యాల పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రాజేశం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మంచిర్యాల పట్టణంలోని వైశ్యులంతా కలిసి మద్దతు తెలిపి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్ళ పాటు వైశ్య సంఘం అభివృద్ధికి, వైశ్యుల ఉన్నతికి అందరి సహాయ సహకారాలతో కలిసి మెలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ వైశ్య సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా గంప చంద్రశేఖర్, కోశాధికారిగా కొత్త జయప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండం అశోక్లను ప్రకటించారు. త్వరలోనే మిగితా కార్యవర్గంను యువజన సంఘం కార్యవర్గంను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలోని విద్యాసంస్థలు బంద్ విజయవంతం





సైదాపూర్ ప్రజా పాలన జూలై 12 : మండల పరిధిలోని వివిధ గ్రామాల విద్యాసంస్థలు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా సైదాపూర్ మండల కేంద్రములోని సోమారం మోడల్ పాఠశాల ,ప్రైమరీ పాఠశాల సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,వెన్నంపల్లి సెకండరీ, ప్రైమరీ పాఠశాల,గొడిశాల పాఠశాల,వెన్కెపల్లితో పాటు పలు పాఠశాలలలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా AISB నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలలో పెండింగ్ పాఠ్యపుస్తకాలు పుస్తకాలు అందించి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి, మన ఊరు, మన బడి, మన బస్తీ పథకాన్ని అన్ని పాఠశాలలకి వర్తింపజేసి నిధులు సక్రమంగా ఖర్చుచేయాలి, పాఠశాలలలో స్కావేంజర్ పోస్టులను భర్తీ చేసి మూత్రశాలలను మరుగు దొడ్లను నిర్మించాలి,కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలనే డిమాండ్లతో నేటి బంద్ ని చేపట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో AISB నాయకులు బోళ్ల నవనీత్ కనకం అజయ్,మొలుగూరి శ్రీమాన్,బత్తుల అఖిల్, శశి అరుణ్,సన్నీ,సాయి, మద్ది రాజు, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది




మధిర రూరల్ జూలై 12:ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కరెంటు సబ్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగారైతులకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీరాహుల్ గాంధీ గారిపై అనర్హత వేటుకు నిరసనగా ''సత్యాగ్రహ దీక్ష'' పిలుపుని నీరుగార్చాలని, ఉచితవిద్యుత్ పైకి దృష్టి మరల్చాలని ప్రయత్నిస్తుంది.బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుంది. 12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్న విషయం ఏ సబ్ స్టేషన్ కు వెళ్లినా తెలుస్తుందితొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలిపెట్టిన ఘనుడు కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులులిటీపిసిసి అధ్యక్షులు లిరేవంత్ రెడ్డిలి సిఎల్పీ నేత లిమల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు మధిర పట్టణంలోని జూనియర్ కాలేజ్ వద్దనున్న కరెంట్ సబ్ స్టేషన్ ఆఫీస్ ఎదురుగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి లికరెంటు దొంగ కేసీఆర్లి దిష్టిబొమ్మ దహనం చేశారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే మాట వట్టి బూటకం అని రైతులకు కేవలం 10 గంటలు లేదా 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ, రైతు పేరు చెప్పి ప్రైవేటు సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నటువంటి కెసిఆర్ బండారాన్ని రేవంత్ రెడ్డి బయట పెడితే జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తును ఎత్తు వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.రైతులకు 9 గంటల ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ నేనని, దేశవ్యాప్తంగా రైతులకు 70 వేల కోట్లు ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు 12 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారురైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా, దళిత బంధు అందరికీ ఇవ్వకుండా, ఇళ్ల నిర్మాణానికి మూడు లక్షల ఆర్థిక సాయం చేయకుండా, బీసీలకు లక్ష రూపాయులు ఇస్తామని చెప్పి ఆశపెట్టి ఇంతవరకు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి 3016 ఇవ్వకుండా, ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పెన్షన్లు ఇవ్వకుండా, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా,ప్రజలందరినీ మోసం చేస్తూ,పాలించటం చేతగాక కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్ని పక్కదారి పట్టించే టిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు చివేరు బుచ్చిరామయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంప్ల చంటి సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారుప్ల విజయకుమార్, నిడమనూరు వంశీకృష్ణ సర్పంచ్ మదార్ సాహెబ్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య ఐఎన్టిఈసి అధ్యక్షుడు షేక్ బాజీ, బోల్లెద్దు రాజేంద్ర, సంపసాల రామకృష్ణ, పగిడిప్ల దేవిడ్, గద్దల లాలయ్య, వెూదుగు బాబు, మొహమ్మద్ రహీం, ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్, ఎర్రగుంట రమేష్, కరీముల్లా, జాకీర్ హుస్సేన్, రామారావు, వనామా పిచ్చియ, షేక్ షన్ను, షేక్ గౌసుద్దీన్, మైలవరపు చక్రి మరియు వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



మధిర రూరల్ జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని దేశానికి కేసీఆర్ ప్రభుత్వం ఆదర్శమని కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రేవంత్ రెడ్డి ఖబర్దార్ రైతు ఉచిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు మానుకో.రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, రైతు నాయకులు చావా వేణుబాబు.రేవంత్ రెడ్డి చేసిన రైతు వ్యతిరేక వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుంటే చూసి వారవలేని, ఇవ్వటం చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి రైతు ఉచిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రైతుకు మూడు గంటలు విద్యుత్ సరిపోతుందని మాట్లాడుతున్నావా.. ఖబర్దార్ రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు రైతు నాయకులు చావా వేణుబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపులో భాగంగా మధిర పట్నంలో బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం వైయస్సార్ చౌరస్తా వద్ద టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రావూరి శ్రీనివాసరావు, చావా వేణుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు మూడు పంటలకు సరిపోను 24 గంటలు కరెంటు ఉచితంగా అందిస్తుంటే టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతుకు 24 గంటలు ఉచిత కరెంటు ఎందుకు దండగా అంటూ మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుంది అని మాట్లాడటం సరైనది కాదని నేడు కెసిఆర్ అందిస్తున్న 24 గంటలు కరెంటుతో తెలంగాణ రైతంగం మూడు పంటల పండిస్తుందని అది గమనించుకొని రేవంత్ రెడ్డి మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ పార్టీలో వివిధ వాదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు బిజెపి సంఘీభావం

### జాతీయస్థాయిలో అవార్డు తెచ్చి పెట్టిన కార్మికులను విస్మరించడం కెసిఆర్ అహంకారానికి నిదర్శనం



మధిర జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగ గత ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని, కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు.సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బందితో కలిసి దీక్షలో కూర్చున్న బీజేపీ నాయకులు,ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతిరోజు బ్రతుకు కోసం, ఆత్మగౌరవం కోసం కొట్లాట జరుగుతూనే ఉందని. అమరవీరుల ఆకాంక్షలు నెరవేరలేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అవినీతి ఊబిలో దింపారని ఉద్యోగస్తులకు కార్మికులకు సరైన జీతాలు ఇవ్వకుండా నరకయాతన చూపిస్తున్నారన్నారని, పల్లెలను పట్టణాలను ప్రతిరోజు శుభ్రం చేసే గ్రామపంచాయతీ సిబ్బందుల పట్ల వారి డిమాండ్ల పట్టించుకోకుండా ఈ గుడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో నిరంకుశ ధోరణి అవలంబిస్తుందని దుయ్యబట్టారు. పంచాయతీ కార్మికులందరూ కష్టపడితేనే జాతీయ స్థాయిలో గ్రామపంచాయతీ లకు, రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు వచ్చాయని. అయినా వారి కష్టాన్ని గుర్తించకుండా మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అవలంబిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారని, వారికి గౌరవ వేతనం ఇవ్వకుండా కనీస గౌరవం ఇవ్వకుండా వెట్టిచాకిరీ విధానాన్ని కొనసాగిస్తున్నారు అని. వారికి వెంటనే గౌరవ వేతనాన్ని 20,000 రూపాయలను అందించాలని, పంచాయతీ కార్మికులందర్నీ వెంటనే పర్మినెంట్ చేయాలని,వాళ్లకు జీవిత బీమా కల్పించాలని,వాళ్ళందర్నీ పంచాయతీ సహకార్యదర్శి, పంచాయతీ సిబ్బందులుగా మార్చాలని, పని గంటల సమయాన్ని ఎనిమిది గంటలకు కుదించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, అసెంబ్లీ కన్వీనర్ లిఏలూరి నాగేశ్వరరావులి దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి, లిపెరుమాళ్ళపల్లి విజయరాజులి, బీజేపీ జిల్లా కార్యదర్శి, లిచిలువేరు సాంబశివరావులి, జిల్లా అధికారప్రతినిధి, లిరామిశెట్టినాగేశ్వరావులి, పట్టణ అధ్యక్షులు, లిపాపట్ల రమేష్లి,సీనియర్ జిల్లా నాయకులు, లిమర్శకట్ల స్వర్ణకర్లి,జిల్లా కార్యవర్గసభ్యులు, లికుంచం కృష్ణారావు, కొనా నరసింహారావులి, యువమోర్చ జిల్లా కార్యదర్శి, లికాసినా నాగభూషణంలి, దళిత మోర్చా జిల్లా అధికారప్రతినిధి, లికనపర్తి ప్రకాష్లి,పట్టణ ప్రధాన కార్యదర్శి, లిపగడాల నాగేంద్రబాబులి, యువమోర్చ అధ్యక్షులు లికుక్కల రాములి,మరియు గ్రామ పంచాయతీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మళ్ళీ రైతులకు మంచి రోజులు

### రావినూతల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కరెంటు దొంగ కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



బోనకల్, జూలై 12 ప్రజా పాలన ప్రతినిధి:సీఎం కేసీఆర్ విద్యుత్ సంస్థలను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నాయకులూ మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రములోనీ రావినూతల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ ఉచిత కరెంటు గురించి ఎవరు ఆలోచన చేయని రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటును రైతులకు ఇచ్చిన విషయం దేశ ప్రజలందరికీ తెలుసునని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో అరకొర నిధులు ఉన్న సమయంలోనే వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని కీర్తించారు. ఉచిత కరెంటు ఇవ్వడం సాధ్యం కాదని ప్రతిపక్ష పార్టీలు చెప్పినప్పటికీ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు ఉచిత కరెంటు అందిస్తున్నామని చెప్పి కనీసం 9 గంటలకు కూడా రైతులకు పూర్తిస్థాయిలో ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేదని మిగిలిన కరెంటు ప్రైవేట్ కంపెనీలకు అమ్ముకుంటూ కేసీఆర్ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతు పేరు చెప్పి ప్రైవేటు సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నటువంటి కెసిఆర్ బండారాన్ని రేవంత్ రెడ్డి బయట పెడితే జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా రైతులకు 70 వేల కోట్లు నాడు వైఎస్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు 12 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు.నేటి వరకు కెసిఆర్ తన మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను నిండా ముంచేసారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భయపడి ఆందోళన చెందుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నదనీ,కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం,వ్యవసాయ కోసం నిలబడుతుందని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారావు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,సర్పంచులు ఎర్రశెట్టి సుబ్బారావు ములకారపు రవి,కిసాన్ సెల్ నాయకులు నల్లమోతు సత్యనారాయణ,బంధం తిరుపతిరావు,ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,భానోత్ శ్రీనివాసరావు,ఐఎన్టీయుసీ మండల అధ్యక్షుడు మేకల శరత్,యువజన నాయకులు భద్రు,ఏసుపోగు హేమూన్,షేక్ హుస్సేన్, గండమాల రామరావు, గొర్రేముచ్చు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ బస్ ఆఫీసర్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న మధిర టి ఎస్ ఆర్ టి సి





మధిర జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిర ఆర్టీసీ వారు విలేజ్ బస్ ఆఫీసర్ శిక్షణ శిబిరాలు పాల్గొన్న టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ వినూత్నంగా ఏర్పాటు చేసిన విలేజ్ బస్ ఆఫీసరు వి బి ఓ శిక్షణ కార్యక్రమం ఈరోజు ఖమ్మం కొత్త బస్టాండ్ లో, ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరాన్ని ఖమ్మం ఆర్ఎం భాను ప్రసాద్ ప్రారంభించారు, శిక్షణ శిబిరానికి రీజనల్ మేనేజర్ సాల్మాన్ రాజు ప్రాదినిత్యం వహించినారు. ఈ శిక్షణ శిబిరంలో మధిర డిపో నుంచి విలేజ్ బస్ ఆఫీసర్లుగా ఏం రామచంద్రరావు, వి రామకృష్ణ, కె జ్యోతిబాసు,ఎం నాగేశ్వరావు,షేక్ నాగుల మీరా పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఎర్రుపాలెం జూలై 12( ప్రజాపాలన ప్రతినిధి ): ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎర్రుపాలెం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం సమీపాన గల అంబేద్కర్ కూడలి నందు బుధవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కాండ నిర్వహించారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంబి.సాంబశివరావు మాట్లాడుతూ కేసీఆర్ రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుంటే, మూడు గంటల చాలని రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులను అవమానకర రీతిగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష , వైస్ ఎంపీపీ రామకోటయ్య,మండల పార్టీ కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి,పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, రెమిడీ చర్ల సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తం రాజు, స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, కృష్ణారెడ్డి ,సొసైటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రేమడిచర్ల ఎంపీటీసీ వెంకయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ మేకల రమేష్ ,టిఆర్ఎస్ మహిళా మండలి అధ్యక్షులు పులి శిరీష , ఉపాధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సరోజిని ,షేక్ బిస్మిల్లా, పార్టీ నాయకులు దేవరకొండ రవి ,గుర్రాల పుల్లారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ పాల చెట్టి తిరుపతిరావు, బ్రహ్మ రెడ్డి, కృష్ణారెడ్డి, పల్లె కంటి సుబ్బయ్య ,చిన్న రాము, నాగరాజు, కూరపాటి నాగేశ్వరరావు, దేవరకొండ ప్రభాకర్ ,ఎస్ ప్రభాకర్, పులి నాగయ్య, బొక్క సజ్జన్ రావు,కత్తి రవి, గొల్లపూడి యాకోబు, ఖమ్మం పాటి బుజ్జి ,బండారి వెంకటేశ్వర్లు ,రామకోటయ్య, సింహాద్రి వెంకటేశ్వరరావు, కొట్టేటి వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన సైదాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు



సైదాపూర్ ప్రజా పాలన జూలై 12 కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల కేంద్రంలో మండల కేంద్రం లోని హుజురాబాద్ హుస్నాబాద్ ప్రధాన రహదారి చౌరస్తాలో జరిగిన రాస్తారోకో, రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం, రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా రెండు రోజుల నిరసన కార్యక్రమాలు ,తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇట్టి నిరసన కార్యక్రమాల్లో భారత రాష్ట్ర సమితి మండల శాఖ అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ గారు 24 గంటల కరెంటు రైతులకు ఉచిత విద్యుత్ను అందజేస్తున్నారు రేవంత్ రెడ్డి 24 గంటల కరెంటు ఉచితంగా ఇవ్వడం ఓర్వలేక అక్కసు వెళ్ళగకుతున్నారు రైతులకు మూడు గంటల కరెంటు చాలు అని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ను రైతులు నమ్మబోరన్నారు రేవంత్ రెడ్డి వాక్యాలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కెసిఆర్ రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి వివిధ పథకాల ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందన్నారు దేశంలోనే 24 గంటల కరెంటును ఉచితంగా విద్యుత్ను అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, పైడిపల్లి అరవింద్, మెరుగు శ్రీనివాస్, మొలుగూరి చిరంజీవి,ఎంపీటీసీ సభ్యులు తొంట ఓదెలు, సర్పంచులు బత్తుల కొమురయ్య, కాగిత రాములు,కొండ గణేష్, మండల ప్రజా ప్రతినిధులు ఎలుక పెల్లి రవీందర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇమామ్, కూతురు విద్యాన్ రెడ్డి, పోలు ప్రవీణ్, బత్తుల లక్ష్మీనారాయణ , కొంపెల్లి యుగంధర్ రెడ్డి బోనగిరి అనిల్ వెన్నంపల్లి ఉపసర్పంచి చిరంజీవి ఇజిగిరి సురేష్ ఎస్కే ఐలయ్య మునిపాల శ్రీనివాస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ 100 కోట్లు నిధులు మంజూరు చేయాలని వినతి

మేడిపల్లి, జూలై12 (ప్రజాపాలన ప్రతినిధి)+బోడుప్పల్ నగర పాలక సంస్థ అభివృద్ధికి రూ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులతో కలిసి కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి,బీఎస్ఆర్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి



సహకారంతో సెక్రటరియట్ లో పురపాలక శాఖామాత్యులు కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ నిధులతో ప్రధాన రహదారులు పునః నిర్మిస్తామని, చెరువుల సుందరీకరణ పూర్తి చేస్తామని, అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రైనేజిలు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మేయర్ మంత్రికి తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం







ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధివామపక్ష విద్యార్థి సంఘాలఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు తరంగ్ మద్దెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి తొమ్మిది సంవత్సరాలు గడిచిన కూడా ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మెరుగు పడిన అటువంటి పరిస్థితి ఎక్కడా లేదు. అదే కాకుండా ఉన్నటువంటి పాఠశాలల్లో సరిపడా విద్యార్థులెరని 400 పైగా పాఠశాలలు మూసివేసిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంది. అలాగే ఎవరైతే తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారో అటువంటి నిరుద్యోగులకి టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలో ఇష్ట రాజ్యంగా విపరీతమైనటువంటి ఫీజులు వసూలు చేస్తున్న గాని ప్రభుత్వం చూసి చూడనట్లు ఎవరిస్తుందని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులను కల్పించాలి, కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించాలి, మన ఊరి మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలో వర్తింపజేయాలని అన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి టీచర్, లెక్చరర్లు,పోస్టులను భర్తీ చేయాలి, ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడా నిధులు కేటాయించి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పలు విద్యాసంస్థలలో అందిస్తున్న అటువంటి నాసిరకపు బియ్యాన్ని నిలిపివేసి నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలి. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్,వెంటనే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వినోద్ వంశీ నాయకులు లక్ష్మణ్ భాను వర్షిత్ మనోహార్ విక్రమ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మానియేలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దోమతేరలు వితరణ..



ఏన్కూర్, జూలై 12 (ప్రజాపాలన న్యూస్):ఖమ్మం జిల్లా ఎన్కూరు మండలం బుధవారం ,,కొత్తమేడేపల్లి,, అడవి కోయ గిరిజన 60 కుటుంబాలు 400 ప్రజలకు దుప్పట్లు, దోమ తెరలు, బెడ్ షీట్స్, పచ్చడి డబ్బాలు, మిఠాయిలు, చాక్లెట్స్, బిస్కెట్స్, అందించీ ఔదార్యం చాటుకున్నా ఉపదేశకులు. పాష్టరమ్మ నీలం శ్రీదేవీ మట్లాడుతూ ఈ గ్రామంలో నివసిస్తున్న గర్భిణీ బాలింతలు చిన్నారులకు సరైన పోషక ఆహారం అందడం లేదూ ప్రభుత్వం దాతలు స్పందించి వీరికి సమతుల్య ఆహారం అందించాలి అంటూ విన్నవించీ రానున్న రోజుల్లో మాకు తోచిన సహాయం మేమూ చేస్తాము అంటూ బాధిత మహిళలకు భరోష నందించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానియేలు మినిస్ట్రీస్ సంస్థ బృందం సభ్యులు పాస్టర్ కె టి యు పి యఫ్ నీలం విజయ రాజు. శ్రీదేవీ. పవన్ పాల్. ప్రియాంకా. బ్రదర్ జాషువా. ఉ ంగి. సతీష్. బీమ్ల రాజ్ కుమార్. సమ్మక్క. సుక్కీ. దేవా. మల్లా. కేశమ్మ. కొశయ్య. యన్ జీ ఓ ,,మా రత్నమ్మ స్వాచ్ఛ%శీ%ద సేవా సొసైటి,, నిర్వాహకులు ఇస్నాపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొనీ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు రూ 2.5 లక్షల బాండును అందజేసిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూలై12 (ప్రజాపాలన ప్రతినిధి):కులాంతర వివాహం చేసుకున్న మంగళపల్లి సృజన, జల్ల వెంకటేష్ దంపతులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున మంజూరైన రూ 2 లక్షల 50 వేల ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను హబ్సిగూడ డివిజన్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి శ్రీకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఆకుల ప్రభాకర్ వేముల సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అతికిరాతంగా కన్నబిడ్డలను హత్య చేసిన కసాయి తండ్రికి కఠిన శిక్ష తప్పదు: ఏసిపి రెహమాన్

మధిర రూరల్ జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో




స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైరా ఏసిపి రెహమాన్ అతి కిరాతకంగా కన్న బిడ్డలను హత్య చేసిన కసాయి తండ్రికి కఠిన శిక్ష తప్పదని అంతకుడు శివరాం గోపాల్ ను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ అవినాష్ కుమార్, సీఐ వసంత్ కుమార్ టౌన్ ఎస్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీలో అధిక వాటా కేంద్రానిదే:మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



మేడిపల్లి, జూలై 12 (ప్రజాపాలన ప్రతినిధి):రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కంటే కేంద్ర ప్రభుత్వం వాటే ఎక్కువని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. రామంతాపూర్ డివిజన్లోని ఆర్టీసీ కాలనీలో గల రేషన్ షాపును స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, బిజెపి నాయకులతో కలిసి ప్రభాకర్ ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు మొక్కుబడిగా ఒక కిలో బియ్యం ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల సేవాసుపరిపాలన గరీబ్ కళ్యాణ్ యోజనలో భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఐదు కిలోల బియ్యం ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ షాపును సందర్శించి పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు, మేడ్చల్ జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణదాసు, పర్యవేద వెంకట్రావు, నాసు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో రూ 50 వేలు తన సొంత నిధులతో ఆర్వో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి





మేడిపల్లి, జూలై12 (ప్రజాపాలన ప్రతినిధి)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతికాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి విద్యార్థిని,విద్యార్థుల మంచినీటి సదుపాయం కొరకు రూ 50 వేలు తన సొంత నిధులతో ఆర్వో వాటర్ ఫిల్టర్ ను పునర్నిర్మాణం చేసి విద్యార్థిని విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం 200 మంది విద్యార్థులకు ఉచితంగా తన సొంత ఖర్చులతో బస్సు పాస్ లను కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ఆర్టీసీ మరియు ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ సమక్షంలో అందించారు. తదనంతరం ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యకమిటీ సమావేశంలో పాల్గొని పాఠశాల అభివృద్ధి,విద్యార్థిని విద్యార్థుల చదువు,యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు,ప్రైమరీ పాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కాలనీ పెద్దలు క్రిష్ణ,శివరాజు,తిరుమలేష్, చక్రపాణి,రమేష్, శ్రీనివాస్చారి, శ్రీనివాస్, యాదగిరి,రవి,పాండు, నాని,వినోద్, డివిజన్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## రైతులను చంపుకుతినే రాబందు కాంగ్రెస్.. రేవంత్ రెడ్డి ప్రకటనపై బీఆర్ఎస్ రేణుల ధ్వజం





ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు లి లితెలంగాణ పి సి సి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అమెరికాలో ఉండి తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం భాగా లేదు అని, రోజుకు 3 గంటలు ఇస్తే సరిపోతుంది అని అనడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ చౌదర్ గూడా కొందుర్గు మండలలోని అన్ని గ్రామాల కూడల్లలో మండల కేంద్ర0ల చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధ0 చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిరసనలు తెలిపిన ప్రజా ప్రతి నిధులు, నాయకులు,మండల కేంద్రంలలో మండల. పార్టీ అధ్యక్షులు ఎలుగ0టి శ్రీధర్ రెడ్డి ఆఫీస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను చిన్న చూపు చూస్తూ 24 గంటల ఉచిత కరెంట్ బాగా లేదు అని,3 గంటలు ఇస్తే చాలు అని, ధరణి ని రద్దు చేస్తాము ఆని, రైతు బంధు , రైతు బీమా ఇవ్వము అని అనడం సరైన విధానము కాదు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ న్నప్పుడు కేవలము 7 గంటలు ఇచ్చి ఉదయం 4 గంటలు, రాత్రి కి 3గంటలు నాణ్యత లేని లో ఓల్టేజ్ కరెంట్ ఇచ్చి రైతుల ఉసురు పోసుకున్నారు ఎరువులు, విత్తనాలు సరిగ్గా అందీయక రైతులకు అన్యాయ0 చేశారు రైతుల మరణాలకు కారణం అయ్యారు అని అన్నారు.. మండలములో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని ఊరేగించడము జరిగింది. ఇకనైనా రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి రాష్ట కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండి తెలివి తక్కువగా మాట్లాడటం హీనమైన చర్య తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకీ తగిన బుద్ధి చెప్పాలి అన్నారులిలి.... లిలి లిఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎలుగ0టి శ్రీధర్ రెడ్డి సయ్యద్ హాఫీజ్, బంగారు రాములు, సర్పంచ్ లు,గూడ స్వామి, శివమౌళి, నర్సింహులు అక్రమ్ భాయ్,ఎంపీటీసీలు రాములు,నర్సింగరావు, పడకంటి వెంకటేష్, ఇస్మాయిల్, జహంగీర్, , గోపాల్,దూలయ్యా, మనేయ్య,రాములు, అజ్మీర్, మోతిలాల్, ధీమా గణేష్ ,జబ్బార్, చంద్రబాబు గౌడ్,ఈ నర్సిములు, %=% చెన్నయ్య,నరేష్ గౌడ్,లక్ష్మణ్, సలామ్, శివరాజ్,అన్వర్, వెంకట్రాములు, గోపాల్, ఆసిఫ్, చంద్ర శేఖర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రెడ్డి నర్సింలు, దర్గా రామ చంద్రయ్య, బల్వంత్ రెడ్డి,సర్పంచులు కావలి యాదయ్య, గుర్ల రామ చంద్రయ్య,గోపాల్ నాయక్,78 గూడెం భీమయ్య,%ఎజ్్ష% మా న య్య,%ూవీజ% డైరెక్టర్ రాజా రామేశ్వర్ రెడ్డి, చంద్ర శేకర్, ప్రవీణ్, వడ్ల బ్రమ్మము ,అబ్దుల్ కలామ్, గుర్ల గణేష్,టి. యాదయ్య, బేగరియాదయ్య, బైరముపల్లి యాదయ్య, ఆయా గ్రామాల %ఎజ్్ష% లు, సర్పంచులు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా శిగ ప్రభాకర్ గౌడ్



ఇబ్రహింపట్నం జూలై తేది 12 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి గారు ఆదిభట్ల మున్సిపాలిటీ లో కొంగరకలాన్ వాస్తవ్యులు శిగ ప్రభాకర్ గౌడ్ గారికి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమాపక పత్రం అందజేయడం జరిగినది. శిగ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బాల్యం నుంచి ఆర్ఎస్ఎస్ స్వయంసేవ. 1992లో అయోధ్య కరసేవక్. భారతీయ జనతా పార్టీ చేరిన అనంతరము బిజెపి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ కరసేవ గా నా లక్ష్యం దివ్య రామ మందిర నిర్మాణం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో నిర్మాణం చేపట్టడం నాకు సంతోషాన్ని కలిగించింది నా జీవిత లక్ష్యం నెరవేరేందని సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడంతో పాటు తెలంగాణలో బిజెపి అధికారంలో రావడానికి ఆహర్నిషలో కృషి చేస్తానని అన్నారు నా మీద నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు రంగారెడ్డి జిల్లా రథసారథి బొక్క నరసింహారెడ్డి గారికి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు గారికి మరియు ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గీత సెల్ కన్వీనర్ లక్ష్మీపతి గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్ గౌడ్, తిరుమలేష్ యాదవ్, ఆదిభట్ల మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు సిద్ధగౌని గణేష్ గౌడ్, పట్నాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి కాంసెట్టి సంతోష్, బీజేవైఎం గోదాసు శ్రీకాంత్ ముదిరాజ్, ప్రశాంత్ ముదిరాజ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి: కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూలై12 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో ఈనెల ఆదివారం 16న బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ దొంతరి హరిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి బోనాల పండుగ నిర్వహణ ఏర్పాట్లపై డివిజన్లోని కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతం సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు డివిజన్లోని క్రాంతి కాలనీ పోచమ్మ అమ్మవారి దేవాలయంకు సొంత ఖర్చులతో రంగులు,విద్యుద్దీపాలంకరణ,పూల అలంకరణలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బోనాల పండుగకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అవసరమైన పరిశుభ్రత,మంచి నీరు తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సంఘీభావం తెలిపిన సర్పంచులు భాగం శ్రీనివాసరావు, మర్రి తిరుపతిరావు





బోనకల్, జూలై 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిషత్ కార్యాలయం నందు గత ఏడు రోజులుగా సమ్మె చేపడుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది కి బ ం ద,ˇ వా ం˘ ం గోవిందాపురం (ఏ) సర్పంచ్ బాగం శ్రీనువానరావు, ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతి రావు సంఘీంభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ లో గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రజలు లకు అందుబాటులో ఉంటూ గ్రామ పరిసరాలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పతూ వీరు చేసే పనులు లను గుర్తించి కార్మికులు కనీస వేతనం ఉద్యోగ భద్రత ఫి యఫ్ కల్పించి కార్మికుల కుటుంబ లను అందుకోవాలని, కార్మికులు లను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ గ్రామ పంచాయితీ సిబ్బంది తలపెట్టిన వంట వార్పు కార్యక్రమం కు 1000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు . అనంతరం వారికి గ్రామ పంచాయితీ సిబ్బంది సర్పంచ్ లుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాగం శ్రీనువాసరావు, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతి రావు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రో" బిజినెస్ పై లేటెస్ట్ అప్డేట్.!

యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ లు ఫీమేల్ లీడ్ లో అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గెస్ట్ రోల్ లో నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే "బ్రో ది అవతార్". మరి ఈ సినిమాపై ఇప్పుడు మంచి అంచనాలు నెలకొనగా ఈ చిత్రాన్ని దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే టీజర్ తర్వాత మంచి హైప్ తెచ్చుకున్న ఈ సినిమా బిజినెస్ కూడా గట్టిగానే చేస్తుంది అని ఆ మధ్య వాజ్ వచ్చింది.అయితే ఇపుడు లేటెస్ట్ గా నైజాం హక్కులపై ఇంట్రెస్టింగ్ టాక్ తెలుస్తుంది. ఈ చిత్రాన్ని అయితే ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్స్ వారు సొంతం చేసుకున్నట్టుగా తెలుస్తుంది. మరి ప్రస్తుత సమాచారంలో అయితే ఈ సినిమాకి 30 కోట్లు పైగానే పెట్టి హక్కులు కొనుగోలు చేసినట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




# మరోసారి దళపతి విజయ్ - శంకర్..?



కోలీవుడ్ లో ఇప్పుడు భారీ స్టార్డం అండ్ మార్కెట్ ఉన్న హీరో దళపతి విజయ్. మరి విజయ్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న "లియో" షూటింగ్ కంప్లీట్ చేయగా ఇప్పుడు తన పర్సనల్ లైఫ్ పై అయితే తాను ఫోకస్ పెట్టాడు. ఇక ఇదిలా ఉండగా విజయ్ కెరీర్ లో 68వ సినిమా అయితే దర్శకుడు వెంకట్ ప్రభుతో ఆల్రెడీ ఫిక్స్ కాగా చాలా మంది విజయ్ నటించే ఆఖరి చిత్రం ఇదే కావచ్చని అంటున్నారు. అయితే ఇప్పుడు ఓ క్రేజీ బజ్ ఇపుడు విజయ్ లైనప్ పై వినిపిస్తుంది. విజయ్ మరియు సెన్సేషనల్ దర్శకుడు శంకర్ అయితే మరో సారి రీయూనిట్ కాబోతున్నారని తమిళ సినీ వర్గాలు చెప్తున్నాయి. మరి విజయ్ కెరీర్ లో 69 లేదా 70వ సినిమాగా ఇది ఉండొచ్చని టాక్. అలాగే ఈ సినిమా అయితే భారీ పొలిటికల్ డ్రామాగా ఉండనుంది అని కోలీవుడ్ వర్గాలు చెప్తున్నాయి. మరి "స్నేహితుడు" సినిమా తర్వాత ఇన్నాళ్ళకి ఈ కాంబో మళ్ళీ సెట్ అయ్యేలా ఉంది. మరి ఈ సెన్సేషనల్ కాంబినేషన్ పై మరింత సమాచారం రావాల్సి ఉంది.

## సెంటిమెంటుతో పాన్ ఇండియా..

# అయ్యే పనేనా నాని?




నేచురల్ స్టార్ నాని దసరా సినిమాతో బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 100 కోట్ల కలెక్షన్స్ అందుకున్నాడు. అయితే ఈ సినిమా పాన్ ఇండియా రేంజ్ లోనే విడుదలైనప్పటికీ తెలుగులో తప్పితే మిగతా భాషల్లో పెద్దగా కలెక్షన్స్ ఏమీ అందుకోలేదు. ముఖ్యంగా నార్త్ లో మంచి పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తుందని అనుకున్నారు. కానీ అక్కడ కూడా సినిమాకు పెద్దగా రెస్పాన్స్ అయితే రాలేదు. ఇక తమిళ్ మలయాళం లో కూడా రెండు మూడు రోజులకే సినిమా సైలెంట్ అయిపోయింది.అయితే అంతా భారీ మాస్ యాక్షన్ సినిమాతో పాన్ ఇండియా ప్లాన్ వర్కౌట్ కాలేదు. అలాంటిది ఇప్పుడు నాని సెంటిమెంట్ ఎమోషనల్ సీన్స్ తో పాన్ ఇండియా మార్కెట్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. తన 30వ సినిమా ఫాదర్ డాటర్ సెంటిమెంట్తో రాంబోతున్న విషయాన్ని తెలిసిందే. ఈ సినిమాలో మృణాల్ ఠాగూర్ హీరోయిన్ నటిస్తోంది.ఇక కంప్లీట్ గా ఇది ఒక మంచి ఎమోషనల్ రైడ్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా తరహాలో తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో రేపు ఫస్ట్ గ్లింప్స్ ఇవ్వనున్నట్లు ఒక అప్డేట్ ఇచ్చారు. అయితే సినిమా కంటెంట్ తెలుగులో క్లిక్ అయ్యే ఛాన్స్ ఉండవచ్చు కానీ ఈ తరహా సెంటిమెంట్తో ఫ్యాన్ ఇండియాలో సక్సెస్ కొట్టడం అనేది అంత సాధారణమైన విషయం కాదు.ఇటీవల కాలంలో ఫ్యాన్ ఇండియాలో సక్సెస్ అందుకున్న సినిమాల గ్రాఫ్ చూస్తే దాదాపు అన్ని కూడా మన యాక్షన్ అడ్వెంచర్ సినిమాలే.. బాహుబలి నుంచి కేజీఎఫ్ వరకు అలాగే పుష్ప ఆ రూట్లోనే సక్సెస్ అయ్యాయి. ఇక ఆ తరువాత కార్తికేయ 2 కాంతార విక్రాంత్ రోనా.. లాంటి మరో రేంజ్ సినిమాలు కూడా ఏదో ఒక ఆసక్తికరమైన ఎలిమెంట్తో జనాలను అట్రాక్ట్ చేశాయి.అయితే ఆ తరహాలో కాకుండా సెంటిమెంట్ తో వస్తే మాత్రం పాజిటివ్ ప్రశంసలు అందుతాయేమో గాని బాక్సాఫీస్ వద్ద మాత్రం కలెక్షన్స్ పెద్దగా రాకపోవచ్చు అయితే నాని దసరా సినిమాతో ఎంతో కొంత పాన్ ఇండియా మార్కెట్లో ప్రమోషన్ చేసిన అనుభవం అయితే ఉంది. ఇప్పుడు 31 వ సినిమా కోసం కూడా మళ్ళీ అదే తరహాలో ప్రమోషన్స్ చేస్తాడా లేదా అనేది చూడాలి. శౌర్యువ్ అనే కొత్త కొత్త దర్శకుడు తెరపైకి తీసుకు రాబోతున్న ఈ సినిమాకు హాయ్ డాడీ అనే టైటిల్ అనుకుంటున్నాట్లుగా తెలుస్తోంది. ఇక సినిమాను డిసెంబర్ లో విడుదల చేయాలని అనుకుంటున్నారు. మరి నాని ఫ్యాన్ ఇండియా ప్రణాళికలు ఏ విధంగా ఉంటాయో చూడాలి.

# బ్రో నైజాం రైట్స్.. రిస్క్ తీసుకున్న మైత్రి!

పవన్ కళ్యాణ్ సాయి ధరమ్ తేజ్ హీరోలుగా కలిసి నటించిన మల్టీస్టారర్ మూవీ బ్రో జూలై 28న గ్రాండ్ గా విడుదల కాబోతోంది. పీపుల్స్ వీడియో ఫ్యాక్టరీ నిర్మాణంలో సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ సినిమాపై మొదటి నుంచి అంచనాలు భారీగానే ఉన్నాయి. అయితే ఇటీవల విడుదలైన సాంగ్ మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదు. ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ద్వారా అయితే అనుకున్నంత స్థాయిలో పాజిటివ్ అప్డేట్స్ ఏమీ పెరగలేదు.కేవలం కాంబినేషన్స్ అనే ట్యాగ్ ద్వారానే ఈ సినిమాకు మంచి డిమాండ్ అయితే ఏర్పడింది. తమిళంలో సక్సెస్ అయిన వినోదయ సీతం రీమేక్ రీమేక్ గా వస్తున్న ఈ సినిమాకు త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందించడం ద్వారా మార్కెట్లో కూడా డిమాండ్ గట్టిగానే ఉంది. అయితే బ్రో సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ బిజినెస్ అయితే దాదాపు 100 కోట్లకు పైగానే ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది.అయితే ముఖ్యంగా నైజాం రైట్స్ ఎవరు దక్కించుకుంటారో.. అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ చేతికి ఈ సినిమా నైజాం థియేటర్స్ వచ్చినట్లుగా తెలుస్తోంది.దిల్ రాజు అలాగే గీత ఆర్ట్స్ కూడా ఈ సినిమా రైట్స్ కోసం బాగానే పోటీ పడినప్పటికీ కూడా ఫైనల్ గా మైత్రి మూవీ మేకర్స్ 36 కోట్లకు ఈ సినిమా థియేటర్ హక్కులను సొంతం చేసుకుంది.తప్పకుండా ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకుంటుంది అని నమ్మకంతో ఉన్నారు. కానీ నైజం ఏరియాలో మాత్రం మైత్రి మూవీ మేకర్స్ భారీ స్థాయిలో రిస్కు తీసుకున్నట్లుగా కూడా అనిపిస్తోంది. నైజాంలో అయితే మెగా హీరోలకు మంచి మార్కెట్ ఉంది గతంలో భీమ్లా నాయక్ సినిమా కూడా పవన్ కళ్యాణ్ స్టామినాతో 30 కోట్లకు పైగానే కలెక్షన్స్ అందుకుంది.అయితే ఇప్పుడు ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కంటే కూడా సాయి ధరమ్ తేజ్ ఎక్కువగా కనిపించబోతున్నాడు. కాబట్టి టాక్ మాత్రం హై లెవెల్ లో ఉంటేనే సినిమాకు మంచి కలెక్షన్స్ వస్తాయి. ఇక డిమాండ్ ఉంది కాబట్టి మైత్రి కూడా రిస్కు తీసుకోక తప్పలేదు. ఇక ఫైనల్ గా సినిమాకు ఇంకాస్త ప్రమోషన్స్ పెంచాల్సిన అవసరమైతే ఉంది. మరి విడుదల తర్వాత ఈ సినిమాకు ఎలాంటి టాక్ వస్తుందో చూడాలి.



# మలయాళం లో కూడా మైత్రి గేమ్ మొదలైంది


టాలీవుడ్ లో అతి పెద్ద నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్. ఈ సంస్థ టాలీవుడ్ లో చాలా మంది స్టార్ హీరోల తో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించింది. కాగా ఈ సంస్థ తెలుగు లోనే కాకుండా ఇతర భాషా సినిమాల ను నిర్మించేందుకు మొగ్గు చూపుతోంది. ప్రస్తుతం మలయాళంలో ఒక సినిమా ని చేస్తోంది ఈ సంస్థ. మలయాళ నటుడు టోవినో థామస్తో "నడికర్ తిలగం" అనే మూవీ ని నిర్మిస్తున్నారు మైత్రీ మూవీ మేకర్స్.కాగా ఆ సినిమా కి సంబందించిన ఫస్ట్ లుక్ ని ఇటీవల విడుదల చేయగా విపరీతంగా ఆకట్టుకుంది. కాగా ఈ మూవీ కి లాల్ జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ




చిత్రానికి నవీన్ యెర్నేని వై రవిశంకర్ అల్లన్ ఆంటోని అనూప్ వేణుగోపాల్ నిర్మాతలు గా వ్యవహరిస్తున్నారు.కాగా నడికర్ తిలకం ముహూర్తం వేడుక తాజాగా ఘనంగా నిర్వహించారు. కాగా నేటి నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నారు. షూటింగ్ కొచి లో జరుగుతుంది. దాదాపు 120 రోజుల పాటు ఈ మూవీ ని వివిధ లొకేషన్స్ లో చిత్రీకరించనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. టోవినో థామస్ సూపర్ స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ మూవీ ఆయన కెరీర్ లో మంచి హిట్ మారుతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ లో కథానాయికగా భావన నటించనుంది.కాగా టోవినో థామస్ ఇటీవల 2018 సినిమా తో ఆకట్టుకున్నాడు. ఈ మూవీ తెలుగులో విడుదల చేయగా ఇక్కడి ప్రేక్షకుల ను కూడా విపరీతంగా ఆకట్టుకుంది.

2018 లో కేరళ లో సంభవించిన వరదల పై ఈ సినిమా తెరకెక్కించగా చాలా ఎమోషనల్ గా సాగింది.ఇక హీరోయిన్ భావన విషయానికి వస్తే ఒకప్పుడు ఆమె తెలుగు లో రెండు మూడు సినిమాల్లో నటించారు. గోపీ చంద్ ఒంటరి శ్రీకాంత్ మహాత్మాలో మెరిశారు. అయితే ఆ సినిమాలు పెద్దగా ఆకట్టుకోకపోవడంతో ఆమె తెలుగు స్క్రీన్ కి దూరమయ్యారు. ఇతర భాషల్లో మాత్రం వరస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు.

# ఇంట్రెస్టింగ్ గా "గాండీవధారి అర్జున" ప్రీ టీజర్!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన రాబోయే చిత్రం గాండీవధారి అర్జునతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్‌కి ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు మేకర్స్ ఈరోజు ఉదయం ప్రీ టీజర్‌ను విడుదల చేశారు. ప్రీ టీజర్ సినిమా ఎలా ఉండబోతుందనే దానిపై క్లారిటీ ఇచ్చింది. ప్రీ టీజర్ యాక్షన్ సీక్వెన్సులు, షూట్ అవుట్‌లు మరియు చేజ్ సీక్వెన్స్‌లతో నిండి ఉంది. ప్రవీణ్ సత్తారు మునుపెన్నడూ లేని విధంగా మెగా ప్రిన్స్‌ని ప్రెజెంట్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు టీజర్ పై అంచనాలు పెరిగాయి, ఇది త్వరలో విడుదల కానుంది. ఈ యాక్షన్ డ్రామాలో ఏజెంట్ ఫేమ్ సాక్షి వైద్య కథానాయిక గా నటిస్తుండగా, ప్రొడక్షన్ పార్ట్ పూర్తయింది. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా ఆగస్ట్ 25, 2023న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989